ఆ॥ స్నానమొనరజేసి దాటంబునల్పక నీళ్ళమునుగదగున నేర్పులేక
నీళ్ళయందుమునుగ కి నెలవుగామునుగదా? విశ్వ.

ఆ॥ సేతునందుమునుగ తీర్థిగాకి తెలుపోన కాశికేగ గ్రద్దగరుడుం
డౌన బదరికరుగ మునలిబాలుండు కాదయా విశ్వ.

ఆ॥ గంగస్నానమాడి ఘనమైనవారెల్ల భంగపడిరి పెక్కుబాధలంది
గంగనీటికన్న గయతీర్థములకన్న నెన్నవేమ తీర్థమిచ్చు వేమ.

ఆ॥ నీళ్ళమునుగనేల నిధుల పుట్టగనేల. మొనసిదేవళములమ్రొక్క
నేల కసరు కల్మషంబు కడుపునిండుగనుండు విశ్వ.

క॥ తల్లీశనుచు మునుగుచు గ్లాలాయనుచు తేతు రింపుగధరలో
గల్లరిమనుజులగుణములు ఉల్లనబోచూడ నిదియుక్తితిలో వేమా.

క॥ చేతోసంకల్పంబున నీకితోపత్రించేనపుడె నిర్మలపదముల్ప్రీతిం
బొందగ నుండును భూతలమున నధికయోగ పురుషుడు వేమా.

గీ॥ కడఁగి సంకల్పముల గట్టికట్టి చిత్తమున నేమి దలఁపక చిత్రరూప
వైకడిని మున్నయోగీశు ఘనుడు తపసి నదవియుండైన బట్ట
యుండైన వేమ.

క॥ అనుచితపురుష-ప్రకృతుల వినుమికత్యాగిత్వమున నడి విధమెట్టిదనన్
దనసంకల్పము బాధము దనసంకల్పంబె తొలఁగు దనరఁగ వేమా.

— సంధ్యా-జప తపములు —

ఆ॥ కాలచక్రముసగ గాతేః యెప్పుడు సంధ్య జపము సేయు జాణులార
సంధ్యజపములోను జాడి తెట్లుండును? విశ్వ.

ఆ॥ సంధ్యవార్చుటేమి జపము సేయుట నేమి వేదశాస్త్రములెరిగి తెలియ
నేమి? తమగునెవాడు బ్రాహ్మణుడుగాడయా విశ్వ.

ఆ॥ కుక్కుటమనసంబు గొక్కు ధ్యానంబు యతులనొనట నొసరు
నట్లు వ్రాసి ద్రొల్లిచేసి కట్టి దోషంబు తెగిలెనో? విశ్వ

ఆ॥ జపము బాహ్యపూజ చాల జేసిన వెనుక గనట ను విడలేక
కష్టనరులు ముక్తినొందలేక మునిగిరి తమమున విశ్వ.

ఆ॥ కలియుగమున బుట్టి కడ తేరగాలేక యొడలు బడలుజేసి యుగ్ర
జపము తపసు జేయనేల తత్త్వమెరుగనలేక విశ్వ

ఆ॥ తలను వేఁవేసి కాలిమించుటలేక మూసికన్ను తెరచు మూగియై
గుచు జ్ఞానమదియు గాదు కష్టపువేషంబు విశ్వ.

ఆ॥ తపముజపములేల ధాత్రిజనులకెల్ల జూడ నొసరవారు౦ మనసు
గలదు మనసుచెదరనీక మహిలోన చూడరా విశ్వ

— జందెము, వడుగు —

క॥ వడుగులు చేసిన బాపలు వడుగనుగుసు వడుగుమంత్రమట్టుచదు
వంగాగదు ప్రారబ్ధంబని విడిచమకావ గడతేరతెరుతనరగ వేమా.

ఆ॥ వడుగు బ్రాహ్మలెల్ల వడుగుమంత్రముచేత వడుగు జేసెదమని
వదరుచుందు రడుగు ద్రావి గాక కర్మకర్మనునటు విశ్వ

ఆ॥ త్రాడుమెడను వేసి తనకు నార్ద్రత్వంబు పోయెననెడి దొల్లబుద్ధి
లేమి మదినిలువక త్రాడుమరి వన్నె దెచ్చునా? విశ్వ

ఆ॥ జననకాలమందు జందెత్రాళ్ళను లేవు తనకు లేదు తల్లిమెడకు లేదు
నడుమ జందెమిడగ నగుబాటు కాదొకో? విశ్వ.

ఆ॥ కల్లుఘటికి భూతిఘనముగా బెట్టిన నాముసానికంపు అణగినట్లు
మెడను త్రాడు వేయ మెలపుతో ద్విజుడౌనె? విశ్వ.

వేదము

ఆ॥ వెఱ్ఱికుక్కలవలె వేదముల్ చదివేరు యాశ్రయంబు నెరుగరయ్యె
గాల్ల వేదసారమంత వేమన యెరుగును విశ్వ.

ఆ॥ విప్రవరులమంచు వేదంబు చదువుచు ప్రాకృతులజూచి పరిహ
సించు ధరణిసురులుకన్న దాసరిమతమెచ్చు విశ్వ.

ఆ॥ తన్నుదెలియకున్న దగ వేదములవెర్రి సన్న్యసంపదకుము సాబువెర్రి
ఆరుశాస్త్రములను నాపురాణములు నిజబు లరుచు జగంబు వేమ.

క॥ వేదంబనగా వాదము వేదంబున నంటియుండు వెన్నుడు శివుడు
ఆద్వైత మూడమన్నిట భేదాభేదములు లేవు పృథివిని వేమా.

ఆ॥ వేదశాస్త్రములను వినసేమికడిచిరి యతితిరిగియుందరట్లు నయిరి
బ్రహ్మమెఱుక దెలిసి బ్రతుకుట నిజమయా విశ్వ.

ఆ॥ వేదములు చదివియు విరసిపిగుల కాని అడుగుకతి వచ్చి రందరిట్లు
బ్రహ్మతత్వమెఱిగి బ్రతికి బ్రతుకరయా విశ్వ.

చదువు - సాధ్యాలు

ఆ॥ చదువు చదవకున్న సౌఖ్యంబునుండదు చదువు చదివెనేని నరసు
డగును చదువు మర్మమెఱిగి చదివిన చదువరా విశ్వ.

ఆ॥ చదువు చదివి చదివి చదువంగ చదువంగ చదువ చదువ కొంత
చదువవలయు చదువుమర్మములను చదువగ తరమానె? విశ్వ.

ఆ॥ చదువులెన్నొ చదివి చాలవివేకియై కలుమబి తుడైన [illegible]
జాలిగుంటకుక్క దలచిన చందంబు విశ్వ.

ఆ॥ చదువులెన్నొ చదివి సర్వజ్ఞుడైయుండి బ్రహ్మవిద్యలెల్లబడయగలసి
మురికియోనికొరకు పరమయోగము మాను విశ్వ.

ఆ॥ చదువులన్ని చదివి చాలవివేకియై మగిడితన్నెరుగక మందజనుడు
విసుగు చదువటంచు వెఱ్ఱియైచెడిపోవు విశ్వ.

ఆ॥ ఎంతచదువు చదివి యెనీతివిన్నను హీనుడవగుణంబుమానలేడు
బొగ్గుపాలగడుగ బోవునా మలినంబు విశ్వ.

ఆ॥ తరచు చదువ చదువ తర్కవాదమెకాని దివ్యజ్ఞానమెపుడు తేట
పడదు పసరుకాచుపురుగు పగిదిని చెడిపోవు విశ్వ.

ఆ॥ చదువు చదువనేల సన్యాసిగానేల కర్మములకుజిక్క చావనేల
అభవుభజనచేసి యాత్మలో దెలియుడీ విశ్వ.

ఆ॥ చదువులందు లేదు శాస్త్రమందును లేదు వేదములను లేదు వాదములను
నాడులుశుద్ధిజేసి యొడయని జూడరా విశ్వ.

ఆ॥ చదువుచదివిచదివి చావంగనేటికి చావులేనిచదువు చదువవలయు
చదువులేకకొంత జనము చచ్చిరికదా విశ్వ.

ఆ॥ చదువరిమతికన్న జాకలియే మేలు కొల్చువెల్పుకన్న కుక్క మేలు
ధరణి వేల్పుకన్న తత్వంబుమేలయా విశ్వ.

ఆ॥ సకలశాస్త్రములను సంపుటములు వ్రాసి చదువగలరు చావు దె
లియలేరు చావెరుగని చదువు చదువంగనేలను విశ్వ.

ఆ॥ సానుభూతిలేక శాస్త్రవాసనలచే సంశయంబు చెడదు సాధకులకు
చిత్రదీపమునకు జీకటిపోనట్లు విశ్వ.

ఆ॥ ఆఱుశాస్త్రములను నాపురాణముల జదువనేర్తురిలను చావెరుగరు
వ్యర్థచదువు చదివి నడవడి చెడుదురు విశ్వ.

ఆ॥ కాలచక్రమెఱుంగగాలేక యెవ్వాడు సంధ్యజపము సేయజాణలార
సంధ్యజపములోను జాడతెల్లుండును? విశ్వ.

ఆ॥ సంధ్యవార్చనేమి జపము సేయగ నేమి వేదశాస్త్రములు మరిగి వెలయ
నేమి పరముగనని వాడు బావందు గాదయా, విశ్వ.

ఆ॥ మును చెలసినవారు ముదము స్పష్టమరిల తి.గిచెప్పి తనుచుదిట్టనలదు
తెలియజెప్పిన సూరి తెలిసికో నేరయా, విశ్వ.

—♦ గురువు ♦—

ఆ॥ మదమువలనగలుగు మాటలు బహువలికియు చ్చుముద్దులాడి మాన
వుచ్చి శాసురా బెనఁగెడి క్ష్టుండు గురుడౌను విశ్వ.

ఆ॥ దేహమాత్మరూపు తేట తెల్లము చేసి యావలి చూపు బ్రహ్మ పునతడు
గురువు భ్రమరము తలరూపు క్రిముల కిచ్చునరీతి, విశ్వ.

—♦ విద్య ♦—

ఆ॥ విద్యగలిగియుండి నిశాంత లేకున్న నైదువులకు మేలిమైనమణులు
సామ్ములుండి కంఠసూత్రంబు లేనట్లు విశ్వ.

ఆ॥ సకలవిద్యలెఱిగి చదివి బ్రహ్మవిద్యనొకటి నేరమనుచు సూర్వి
జనులు కటకటన్ బడుదురు కనుమాని నెరుగరు, విశ్వ.

ఆ॥ వేదవిద్యలెల్ల వేశ్యలవంటివి భ్రమలబెట్టి తేటబడగనీయవు గుప్త
విద్య యొకటె కులకాంతవంటిది, విశ్వ.

ఆ॥ ఇహమున సుఖమింప హేమకారకవిద్య పరమున సుఖమింప
బ్రహ్మ విద్య కడమ విద్యలన్ని కడు నిష్ఫలంబులు విశ్వ.

ఆ॥ ఆర్తవిద్యలెల్ల నపకీర్తి పాలౌను వార్త కెక్కదింత వారికైన వార్త
విద్యలెల్ల ధూర్తులపాలౌను, విశ్వ.

ఆ॥ సకలవిద్యలందు సంపన్నుడై యున్న నట్టివారు , పరిధ యయ్యును
జ్ఞాక స్పటికోట్టుయుండదు పరికింప నొప్పుదు. విశ్వ.

ఆ॥ హీనుడెన్ని విద్యలిలను నేర్చినగాని ఘనుడుగాడు హీనజనుడే కాని
పరిమళములు గార్దభము మోయు గజమౌనా, విశ్వ.

ఆ॥ హేమకారవిద్య నెరిగి వారెల్ల పాలబడనియట్లు విద్యచేత తత్వ
మెరుగు వెనుక తనకు చింతేలను? విశ్వ.

ఆ॥ వేదవిద్యగాదు వీరవిద్యయుగాదు బాధవిద్యగాదు వసువుగాదు
మధురమైనయట్టి మనస్సునిల్పెడివిద్య సాధువిద్యకన్ననగ వేమ

క॥ ఇట్టిసాధువిద్య నెంచలేదనిచూచి గాథవిద్యనేర్చి కానలేక సాధు
సజ్జనముల సాంగత్యమెరుగక బాధపడుచురు తుంబరులు వేమ.

క॥ ఎన్నాళ్ళిల దానుండును నెన్నాళ్ళకుదానునేర్చి యెన్నటవెలయున్
గొన్నాళ్ళకు దాజన్నను మన్నాయెను విద్యలెల్ల మహిలో వేమా

—♦ శకునములు ♦—

ఆ॥ తీర్చి కట్టునేని దెలియ భరద్వాజకూర్చినట్లు పనులు గూలువాడు
నౌను గాకపోను యువనిలో శకునంబు, విశ్వ

ఆ॥ పాలపక్షి శకునఫలమిచ్చునందురు బాళపక్షి క్షేమ ఫలముదెలియు
తనదు మంచిచెడ్డ తనలోననుండగా. విశ్వ.

ఆ॥ మంచి శకునము లిలనెంచి పెల్లాడిన వారలున్నవారె కోరిచూడ
జనుల కర్మములకు శకునముల్ నిలచురా? విశ్వ.

ఆ॥ గద్దగణము నిద్రికలలు కోరికలును ముదమొసంగుశకునములును
జెలగ ప్రశ్నలు పదివేలు పరికించిచూడగ విశ్వ.

ఆ॥ బల్లిపలుకులువిని ప్రజలు తమపనులెల్ల సఫలమనుచుదామునమ్మి
తిరిచి కాని పనులకు తమకర్మమటందురు, విశ్వ.

—♦ కర్మము—విధివ్రాత ♦—

ఆ॥ వ్రాతకంటె హెచ్చు వరమీదు దైవంబుచేతకంటె హెచ్చువ్రాత
కాదు కానిపనులను దమకర్మమటందురు, విశ్వ.

క॥ విధికృత మందురె యున్నియు విధికిని విధిలెస్సయయ్యెవిష్ణువశింపన్
విధియెవ్వడందురావల విధిబ్రహ్మ[illegible]యదెలియ వెళ్ళ
యూరకేమా.

విభాగము ...
విభాగ సంఖ్య ...

క॥ విధి కేక జరుగదంచును మదిలోపల నెప్పుడెంచి మమతగు బుద్ధిన్
బొదలుచు విడువగ జాలక నదియే సంసారబీజ మనబడు వేమా,

ఆ॥ జన్మములలో నెన్నిజన్మంబులెత్తినో కర్మధర్మములను గానకెంతో
కర్మధర్మములను కడ తేరలేరయా, విశ్వ.

ఆ॥ నూరు చెప్పవచ్చు నొసటవ్రాయగరాదు వ్రాతకన్నసాక్షి వలదు
శెన్నవరమువ్రాత లేనివానికౌనిక వ్వానుబలిమిసాక్షితలపనవ్యర్థమువే.

ఆ॥ నొసలువ్రాయువాని నొసలు కొంచెనుబట్టి నొసలివ టువాని
నొసలివ్రాత నొసలిమీదవ్రాత నులిమిన పోవునా? విశ్వ.

ఆ॥ ఆకుమీదవ్రాత యెందరకు దెలియు చేతిలోనివ్రాత చెప్పవచ్చు
తోలుక్రిందివ్రాత దొడ్డవాడెఱుగురా, విశ్వ.

ఆ॥ వారికోసపుట్టి వారిలోన జెరిగి వారిబాసి యీడ వారిచేరి కర్మ
మ్మంటియున్న కారణమేమయా, విశ్వ.

ఆ॥ కర్మమధికమైన గడచిపోవగరాదు, ధర్మరాజు కూలి చెడగనిచోట
గంకుబొట్లుచేయు కటకటా దైవంబు, విశ్వ.

క॥ కర్మాకర్మము తెలియని మర్మంబులు యింద్రజాల మహిమలువిద్య
ల్, కర్మలమర్మము నిర్మలమతి దెలియగవలయు నిజముగ వేమ.

క॥ కర్మాకర్మము లొక్కటి కర్మవినోదునకు తత్వఘనునకు దెలియున్
ధర్మాధర్మము తెల్పెడి నిర్మలమతి దెలుపవలయు నిజముగ వేమ.

క॥ కర్మాకర్మకొరకు నర్మిలి నొకండును లోననాత్మయుక్తుడై ధర్మాధర్మ
ములకు నది నిర్మలమతి యైనవాడు నిలుచును వేమా.

ఆ॥ ఎన్నిచోట్లదిరిగి యేపాట్లువడినను అంటనియ్యక శని వెంట
దిరుగు భూమి క్రొత్తదైన భుక్తులుగ్రొత్తవా? విశ్వ.

—♦ కోరిక ♦—

క॥ కోరినకోరికలెల్లను నేలిమిగా జరుగువటర? మెచ్చుడు భువిలో
గారణకర్మప్రకారము కోరినకోరికలు కలుగు గొబ్బున వేమా.

—♦ ఋగ్వేదులు పూజార్లు ♦—

ఆ॥ పూజసేయు సేయు బూజారి తానౌను బూజవస్తువన్న భువిని తాను
యేడ పూజసేయ నెల్లదిక్కులు తాన తానునేన నేనతాను వేమ.

క॥ మర్త్యమున [illegible] మర్త్యులు తమదెలియ లోకమునదమున
తిరిగే వ్యర్థవిప్రులు దప్పక వ్యర్థముగా నెపరిక్రైరి నవనిని వేమా.

—♦ రోగము వైద్యము ♦—

ఆ॥ వ్యాధి కలిగిన వైద్యుని చెంత మందు తీసితినకగాని తీఱదెందు
మందు [illegible] జాతు గావలె విశ్వ.

ఆ॥ వ్యాధి కలిగిన వైద్యు చేతను మందు తినకగాని మానదెందు
జెంతదీసమిడక చీకటితొలగునా? విశ్వ.

ఆ॥ వ్యాధిపీడితంబు వ్యసన[illegible] తాపంబు దుఃఖసంఘటనమున వాడదు
భయము లేని వాడలు [illegible] టెకయినను విశ్వ.

ఆ॥ బడుగు నెరుగలేని ప్రారంభసంబది యేల ప్రోదియడని బంధుభూతి
యేల వ్యాధి తెలియని వైద్యుడు మరియేల? విశ్వ.

ఆ॥ వ్యాధినెరుగలేని వైద్యుడు బదేలనో కొడుప తెలియలేని కోర్కె-
లేల మనసు తెలియలేని మజ్ఞానమేలరా? విశ్వ.

ఆ॥ రోగికరసి [illegible] లోకోపకారులు భోగభాగ్యములను బొందితుదకు
పూర్వకర్మను తగి పురహారుతాత్మన ప్రాగుచుండురట్లమనసిపే

ఆ॥ రోగిమైనను రోగినెరుగును రోగినరసిచూసి రూఢిగాను
రోగి కిడిన వాడు రాగిబంగారమా విశ్వ.

ఆ॥ కుండపగిలె నేస క్రొత్తదకొనవచ్చు భూతలంబునందు బొందుగాను
కూలబడిన నరుడు కుదురుట యెటువలయా విశ్వ.

ఆ॥ దిక్కులేని రోగి దీనత బాపిన బుధుడు దివమునందు బూజ్యు
డగును వరములందు వానిభాగ్యమేమనవచ్చు? విశ్వ.

దేహము

ఆ॥ దేహమనెడియిల్లు దినదినంబును మాసి అలికిపూసి మెత్తియు నవ్వు
వరది కాపువిడిచిపోవు గడపయు జీవికి విశ్వ.

క॥ దేహములెన్నగనుండే పోషణతత్త్వంబులెల్ల బొందుగ దెలియన్
దేహము బడలికగొన్నను పోషణతత్త్వంబు మీన బోవదు వేమ

క॥ దేహాభిమానముండగ మోహాదులు జననవార్ధి మృత్యువు లగుచున్
నీహారవిషయభావన కూహాసులు బోలు మేలుగొన్నను వేమా.

ఆ॥ దేవుడనగ వేఱె దేశమందున్నాడె దేవుడనగ దనదు దేహమందు
వాహనంబు నెక్కి వడిగ దలచుజూడు విశ్వ.

క॥ తోలిమ్మడిచిన తల తిత్తికి యెమ్ముకబొమ్మలు నగులము నేటికి జెప్పుమా
నమ్మకు దేహము నాదని నమ్మిన బ్రహ్మము దెలియము నేనని వేమా.

ఆ॥ దేహగుణము లన్ని దెలిసి శివయోగి మోహగుణములందు మోన
పోదు సాహసియును నాప నగ్రగామి గానగునా విశ్వ.

ఆ॥ దేహసంకటములు దగ్గి తేరకాం ద్రయ్యు మోహవృష్టి విడిచి
మోహాల మెఱిగి యోహాయోగ్యటిప యోల్లంబు సాధించి సన్మహా
మెఱుగు యోగసిద్ధి వేమ.

ఆ॥ తనదు దేహమందు దశసహస్ర పరివారమందర బిలిపించి హర్షమునను
ఎల్లభావ మెఱిగి యిందందు నెరిగియు నడువ నేర్చినవాడె నరుడు వేమ

ఆ॥ కాంత మేను జూచి కలవరపడియేవు కడుపులోని రోత గాన లేక
యింతరోత బ్రతుకు కీదేహమేలయా విశ్వ.

ఆ॥ కడుపులోన మలము కండలు నెముకలు నరసిచూడ పైన నుండిరి
తోలు ఇట్టి దేహసుఖము దేమి సంసారంబు విశ్వ,

క. నిత్యంబు కాని యొడయుడు నిత్యము దుఃఖమ్ము వదును నిరతము
ధరలో నిత్యానందబదవికి నిత్యము దుఃఖం బెపడగ నేరరు వేమా

క॥ దేహము జ్ఞానాలయమున దాహంబై దేహమెల్ల దల్లడపడగా
దేహములో బ్రాహ్మణుడు మోహమును డంచికొను జూడ [illegible] వేమా

—♦ బొంది ♦—

ఆ॥ బొందెలు గనవేఱు భువిప్రాణ మొక్కటే అన్నములిల వేఱు
నాకలొకటి దర్శనంబు వేరు దైవంబు నొక్కటే విశ్వ.

ఆ॥ బొందెలు కనవేఱు భువిప్రాణ మొక్కటే అన్నములిల వేఱు
నాకలొకటి పుష్పములిక వేరు పూజలొక్కటిసుమ్ము విశ్వ.

ఆ॥ బొందెమెవరిసొమ్ము పోషింపబలుమారు బ్రాణమెవరిసొమ్ము
భక్తిచేయ ధనమదెవరిసొమ్ము ధర్మమే తనసొమ్ము విశ్వ.

ఆ॥ అస్థిరమగు మేను కధికపాటులనంది పెక్కువిధములిలను పెంచి
పెంచి అగ్నికిచ్చుటేక యడవినక్కలకిచ్చు విశ్వ.

ఆ॥ తోలుతిత్తిలోన దోలుక బెట్టినవాని వెనుకదెలియవలయు వివర
మెఱిగి వెనుక తెలియకున్న వెఱ్ఱియై చెడిపోవు విశ్వ.

—♦ ఘటము ♦—

ఆ॥ మనసులోననున్న మతమెల్లనొకటైతే మనలోనున్న మహిమ
నెఱుగు మహిమనెరుగకున్న మరణంబునెఱుగును విశ్వ.

ఆ॥ ఘటము గ్రుడ్డుజేసి గానుగెద్దుగజేసి నిర్గుణము నావులుగ నీవుచేసి
తెలిసి గానుగాడ దివ్యామృతము యోగి విశ్వ.

ఆ॥ ఇట్టిఘటములోనఁ బెట్టినజీవుని గానలేక నరుఁడు కాశికేగి
వెదకి వెదకి నరుఁడు వెఱ్ఱియై చెడిపోవు విశ్వ.

ఆ॥ ఘటములోననున్న మతములన్నియుగోసి దిటవుజేసి మనసు తేట
పఱచి ఘటము నిల్పువాఁడు ఘనతత్త్వయోగిరా విశ్వ.

ఆ॥ తోలుఘటములోనఁ దొలఁగక యున్నప్పుడాలు నగలురీతినలరు
చుండు జీవి ఘటము విడువ జిక్కుఁడిపోవురా విశ్వ.

ఆ॥ ఘటమ్ము జలములందు గగనంబు గనిపించు ఘటముజలము లేమి
గగనమేమి ఘటమున జ్యోతి గ్రహములోన దెలియుడీ విశ్వ.

ఆ॥ ఒక్కనీరుపోసి పెక్కుఘటములున్నవందునన్నిరూపులలరుచుండు
ననిఁ దొలఁగనేని అన్నియును బయలౌను విశ్వ

—♦ కాయము ♦—

ఆ॥ కాయము దగఁగూడి కడగి యోగిగనున్న గాయములను పడిన
ఘనుడు కాడు కాయమునను ముక్తిగతి లేకవిలెనయా విశ్వ.

ఆ॥ కాయముబట్టుతోట కాయము కాచుబో కాయమును బయలందు
గాయమహా కాయము విడుచుటయు గాయంబె ముక్తిరా విశ్వ.

—♦ రూపము ♦—

ఆ॥ రూపువలన బేరు రూఢిగాఁగల్గను పేరువలన గ్రియలు పెరుగు
చుండు నామరూపక్రియలు నాశమైపోవునాః విశ్వ.

ఆ॥ రూపములిలను గురురూపులు ముగ్గురు వారివారి నెఱిగి గారవింప
మొదలు తాన యున్న మోక్షంబు గద్దురా విశ్వ.

ఆ॥ రూపికి దగుజీవరూపంబు గనరాదు యట్టిరూపమును గనలరికాదు
బ్రహ్మ మనుగనున్న బ్రహ్మంబు గనరాదు విశ్వ.

ఆ॥ రూపులేనివనిత రూఢిపతివ్రత నీటులేనివాడు పోటుబంటు
తెలుపవచ్చువాడు దేవతాబంధురా విశ్వ.

ఆ॥ ఏరూపున నారూపము లోరూపున జూచుచుండ లోకారాధ్యుం
డేరూపు జూచువారికి నారూపున గానిపించు నభవుడు వేమా.

ఆ॥ తనదురూపమంత తాన చూచినవాడు మనసుదీపముగను మ
మతదలచి యనుదినమును జూచునతడె పోబ్రహ్మంబు విశ్వ.

ఆ॥ రూపుమాసి రూపురూఢియై వెలుగొందు చావులేనిప్రమాను కల్ప
తరువు రూపుదృఢముచేసి చూచినజూపురా విశ్వ

ఆ॥ ఎట్టిరూపు గనిన నీరూపు కనిపించు నీదురూపుజూడ నిలుచు
దెలివి అట్టితెలివిచేత నీశ్వరుడయితోచు విశ్వ.

ఆ॥ తప్పువేమనూని ధరలోన దిరిగడి చేతల్లమిత్తి జేయుటకున
కడుపునింప నింత కష్టంబులేలరా విశ్వ.

ఆ॥ దేహమాత్మరూపు తేటతెల్లముచేసి యవలిరూపుచూచునతడు
గురువు భ్రమరము తినరూపు గ్రిములకిచ్చినరీతి విశ్వ.

ఆ॥ కల్మషము నసోక కాన్ప చదెందును రూప మొక్కరికిని రూఢి
గాను తామసంబులుడుగ దగగల్గు జ్ఞానంబు విశ్వ.
ఆ॥ నీళ్ళుపోసి కడిగి నిత్యంబు శోధించి కూడుపెట్టి పైనగోక కట్టి
యేమిపాటుపడుదు రీదేహగ్రంధికి విశ్వ.

— హత్యలు —

ఆ॥ స్త్రీలజంపువాని శివుడు మెచ్చడుగదా స్త్రీలజంపువాడు శిథిలమగును
స్త్రీలజంపువాడు శివశివా నరకంబు చెప్పనేరనయ్య చెందు వేమ.
క॥ క్షితి శిశుహత్యలు చేసిన మతిలేకున్నట్టి కుమతి మనుజుల భావల్
గతి యంత యంత యెంతయు మితములనే జెప్పలేను మేదినివేమా
ఆ బ్రహ్మహత్యసేయు జనులు రోగములుగల్గు బ్రహ్మహత్యచేత
బాధపడును బ్రహ్మసేయు పాపంబు తలపోయ విశ్వ
ఆ॥ కాలుచేయిలేదు కంచుకంబులుగలవు కొమ్ము లేదు యుకి చిమ్ము
వేగ గరడిలేక చంపు గడు పెద్దచోద్యమా విశ్వ.
క॥ చంపిన పాపము గలుగును జంపిన పుణ్యంబు గల్గు సర్వజ్ఞుకున్
జంపను మనువను దెలిసిన చంపిన యాయముల గొట్టనగు రావేమా

— కథలు —

క॥ కథనంగా మనుపుష్కవి కథ లెన్నరయుచదివి చదివి కలవరపడగా వృథ
విని మృతికినిసిక్కము మూడమున సబ్రహ్మంబు నంటము క్కిర వేమా.

— జీవము-జీవాత్మ —

ఆ॥ జీవులెల్ల ముంచె జీవాత్మ పరమాత్మ జతితెలింగి పాపజలధి బడరు
నావ నడుపువాడు నట్టేటముంచునా విశ్వ.
ఆ॥ జీవమొందుచోట స్థిరముగా దెలియక తిరుగు స్థిరముగు దేహ
మందు దిరుగనేల ననుచు దెలియలేడజ్ఞాని విశ్వ.
ఆ॥ జీవుడుండు నెపుడు శిరముకంఠములందు ఫాలమందునుండు పర
మాత్మ చిక్కగన్నులందు జీవాత్మపరమాత్మ విశ్వ.

ఆ॥ జీవగుణము గలుగు జీవుండు బ్రహ్మంబు సాటి యిచ్చునట్లు సరవి
తోను యూరికుక్క సింగ మొక్కటియగునొక్కొ, విశ్వ.
ఆ॥ జీవిపోకమునుపె జీవవస్తువుబట్టి జీవి నిలువవలయు జీవమునగ
జీవి తొలగుపెనుక జీవవస్తువదేల? విశ్వ.
ఆ॥ ఎవ్వరెరుంగకుండ నెవ్వాడు పోవునో పోవుజీవియట్టి బొందివిడది
అంతిమాత్రమున నవకీర్తి యెరుగక చిత్తవీగుసరుడు వెర్రి వే.
ఆ॥ జీవభేదమెంతేగి చెడిపోనవారలు బ్రహ్మభావమొందివరగుచుంద్రు
వీరు మర్త్యమైతె నీచుగా మారునా? విశ్వ.
ఆ॥ తనదులోని జీవి తత్త్వము తెలియక వేటయాడు దలచి వెతకు
ఇల్ల భానుడై దివ్వెపట్టి వెతకినరీతి, విశ్వ.
ఆ॥ జీవమేడనుండు భావమెక్కడనుండు కాపురంబులేక గలసియుం
డు దనరుచున్న దేటిస్థానమేల దెలియరో? విశ్వ
ఆ॥ జీవుని దెలియక జీవుల వేరని భ్రమబారలు పరుడు దేవుని దలవక
జీవుండని వివరించిన భావి పర జీవి బట్టిబయలురా వేమ.
ఆ॥ జీవసంజ్ఞ గలుగు జీవునితత్త్వంబు జీవపరుని గురుని జేరజేసి తనువు
నిలువుపాడు తత్త్వజ్ఞుడగు యోగి, విశ్వ.
వ॥ ఎనుబదినాలుగులక్షల ననబరగిన జీవరాసులందుకు మును దా
జనియించు విధము దెలిసిన మనుజుడయోగీశిపరుడు మహిలో వేమ

—◆ పరమాత్మ —

క॥ దశవాయువులను మరియును బనగలయా దేహమున వసించెను
భవునుా నానలున దెలియుడు రెండు రెండు సచివపరమాత్ముడుండు
నరయుము వేమా.
ఆ॥ నిద్రనమేలు తెలిసి నిలువుడి మీలోన ప్రాణిమేలు తెలిసి కోయ
కుండు ప్రాణి నిద్రనందు పరమాత్మ నెరుగురా, విశ్వ.
క॥ తానుసేర్చి రిపువు దానకమున దన్ను దాన తప్పించుకోనా
దాసేష విధముల మది తానే పరమాత్మననుచు దలచెర వేమా

—♦ సగుణోపాసనము భక్తి ♦—

చ॥ సగుణము నాత్మలోనలను సన్నుతిసేయక భక్తినిల్పునే జగముల
నీటివారలకు సజ్జనసంగతిగాక నిచ్చునే సగుణముమీదమానసము
నంతత చింత యొనర్పకున్న నాయగణితమైనమోక్షపదమెంతగ
నేగతివచ్చు వేమనా?

ఆ॥ సజ్జనముల చెలిమిచాలింపగరాదు ప్రకృతి నెరుగకున్న ఫలము
లేదు పలువలెట్టిరీతి భక్తినిల్పుదురోకో విశ్వ.

—♦ త్రిగుణములు ♦—

ఆ॥ అష్టదళములకును నాధారమైనట్టి యాదిదేవుడొకడునఖిలజగము
త్రయము దాటువాడు దానెపో బ్రహ్మంబు; విశ్వ.

ఆ॥ విమలచక్రమందు వింతలెన్నో తెలిసి శమనగాలిచేత సన్నుతింప
గనగరాదు మహిమ ఘనులగయిననుగాని విశ్వ.

ఆ॥ అష్టశనువులకును నాదిమమైనట్టి యాదిశక్తిగూడి యభవుడగును
భయములేకయుండు బ్రహ్మజ్ఞుడగు యోగి, విశ్వ.

—♦ కపటయోగులు ♦—

ఆ॥ బోడితలలు జడలు బూడిదపూతలు నాసనములు మారుభాషణ
ములు యోగికాడు లోన బాగు కాకుండిన, విశ్వ,

ఆ॥ పుస్తకములు జడలు పులితోలు బెత్తంబు గడుసాలలు పదిలత
లైన మోక్షచేటకాగ మోక్షంబులేదయా, విశ్వ.

ఆ॥ కంబళములగట్టి గంతల గజ్జల బోడితలల సొంపు పొల్పుమీఱ
ఆత్మనెరుగలేని యవియేమిచేయును? విశ్వ,

ఆ॥ తలపులోనిమురికి తలపెరుంగగలేక తలలుబోడులైనఫలములేదు
తలలు బోడులయిన తలంపులు బోడులా? విశ్వ,

ఆ॥ పరమహంసననుచు బలుకు చెపుడు భూమిబరధనములకాశపడెడి
వాడు పరమహంసకాడు పరమ హింసకుడయా, విశ్వ.

ఆ॥ భూతి దేహమందు బూసిన యంత్యానా నిష్టశివునిధ్యానమందు నిలువ
వలెను గాక భస్మమందు గాడిద పొర్లదా? విశ్వ.

ఆ॥ బారడేసిజడలు భస్మాంగపూతలు వ . . సుతప . . డ మారు
మలయు మంజిగోచులెల్ల . . జెగోచులు . . . మొ, విశ్వ.

ఆ॥ ఘటము నింద్రియములు గట్టివేయగలేక చావువచ్చునప్పుడు
సన్యసించు ఆత్మశుద్ధిలేక యంటునా మోక్షంబు? విశ్వ.

ఆ॥ లోన వదిలవరచి లో వికారంబులెల్ల దరుగకున్నవాడు తపసి
గాడు వెలి వికారమెల్ల విధిపాలు కోర్కెలు, విశ్వ.

ఆ॥ ఒడలు బిగిసికొనిన యోగుల వేషంబు మనసు కల్మషంబు
మాన్పలేదు పుట్టమీదగొట్ట భుజగంబు చచ్చునా, విశ్వ.

ఆ॥ ఒడలు భూతిపూసి జడలు ధరించిన నొడయుడగును ముక్తి
బడయలేడు తడక బిరుపెట్ట తలుపుకో నరియానే? విశ్వ.

ఆ॥ ఎండవిడచంద మెరుకనేరక యోగియందు నల్లకాల మూర్ఖులోన
దిండిపోతునగుచు దిరుగుచునుండురా, విశ్వ.

—♦ షట్చక్రాలు ♦—

ఆ॥ అష్టదళములకును నాధారమైనట్టి యాదిదేవుడొందునఖిలజగము
త్రయము దాటువాడు తానిపో? బ్రహ్మంబు, విశ్వ.

ఆ॥ ఒంటిస్తంభమందు నొవర గంకణమూను నారుకంకణము లమరి
నిల్చి నవలదాటి చూడ నది పరమాత్ముడౌ, విశ్వ.

ఆ॥ అరసిగట్టిచేసి యాధారచక్రంబు పాణవాయువందె బదిలపరచి
మెండుతెగక నెయుండ నిల యోగ్యుడగు దాను, విశ్వ.

ఆ॥ నరవితోడగూడు స్వాధిష్టచక్రంబు ప్రాణపవములను బందుచేసి
వెడలుకుండువాడు వేదాంతవేద్యుడౌ విశ్వ.

ఆ॥ మఱియు పూర్వచక్ర మహిమందు గనుగొని వ్యానవాయుచేత
వసరుచున్న మానసు చెదరకయున్న మర్మంబు తెలియుదా, విశ్వ.

— దశవాయువులు —

క॥ దశవాయువులును మఱియును బనగల యీదేశమునకు బంచెను
భవుడుగా నొసలుగ దెలియుదురెవరే నచటే పరమాత్ముండ
నగునుర వేమా.

— పంచేంద్రియములు శ్రోత్రము —

ఆ॥ చెవులవిన్నయట్టి రవమును వివరించి మనసుదెరిగినపుడు మఱలు
గొనుచు చెవులు శబ్దములను జెఱగోయు ముక్తిరా విశ్వ.

ఆ॥ చెవుల గోన బుట్టురవమె యాకాశంబు కన్నులగనునదియె కళల
జ్వాల ముక్కులోనిగాలి ముక్తికిత్రోవరా, విశ్వ.

క॥ వినదగు నెవ్వరుచెప్పిన వినంతనె వేగపడక వివరింపదగున్ విని.
కని వివరము దెలిసిన మనుజుడెపో నీతిపరుడు మహిలో వేమా.

ఆ॥ ఉన్నవార లెవరు చన్నవారెవ్వరు? కన్నవారలెవరు గానరారు
ఉన్న చన్న కన్న నొక్కడే చూడరా, విశ్వ.

ఆ॥ విన్నసుద్దికంత వినసుద్దులుగొన్ని వింతసుద్దులెన్నొ వినగ
జెప్ప దెలియుదాను గన్నయట్టి దాంభికుడెప్పుడు విశ్వ.

ఆ॥ విన్నవానికన్న గన్నవాడధికుడు గన్నవానికన్న గలియువాడు
మున్నతోన్నతుండు సర్వలోనేయుండు విశ్వ.

క॥ విని కలయికలను బాయును గని కలసిన కాంతగూడి కలియును
బాయుగ గని కలియుట బెడుపోయెను గని కనుటే ప్రేమ మేటి
యొ కనరా వేమా.

త్వక్కు

ఆ॥ చర్మమునకు స్పర్శచక్కగాఁ దెలియదు కర్మములే పొసగుటఁ
గాదగలదె? చర్మకర్మలందు జగతి రూఢులకుముక్తిమానవాను
మొనసి వేమ
ఆ॥ చర్మమెఱ్ఱదు జీవసాఖ్యంబుగోరును జీవకర్మములను జేయుచుండు
జీవకర్మవల్ల జెడరోయ దత్త్వమా విశ్వ
ఆ॥ సర్పగాలి కలిసి పదమున కర్మంబు తెలియజేసినపుడు దేహము
నకు దేహవాంఛ చేత దెగితేర లేదయా విశ్వ
ఆ॥ కడుపులోనివానిగానగ లేరయా కష్టపడుదురింతె కాని జనులుహీన
మెఱుంగు నతడు యివియేల తెలుసును? విశ్వ
ఆ॥ ఎదుటనున్నవాని నెవ్వరుగానక కూటివాని వెదుక వదరు
చుంద్రు బయటగానుకలకును భ్రమయేల తెలియ? విశ్వ

చక్షు

ఆ॥ కానరానివాని గనుపించువానితో గావుచేయవలుకకరుణతోడ
గానరానివాని కరుణేమి కందురో విశ్వ
ఆ॥ కంటిలోనివాని గరకంతు దెరుగనుగంటిలోనివానిమింటజూడు
కన్ను మిన్ను హృదయకమలమం దెరుగుము విశ్వ
ఆ॥ కనియు గానకుండ గదలివచ్చినారు విస్తరయుండు విస్మయంబు
సంపదగలవాని సన్నిపాతకమది విశ్వ
క॥ కనియుండియుగన లేరటవినియుండియు వినగలేరు విస్మయమే యాకన
గ్రుడ్డియువినజెవుడును యనునది తెల్పెదుజనము నవనిని వేమా
ఆ॥ కానలేదు నుదురు కన్నులుండియును గానలుగా లేరు నేత్రమీద
దనుగానలేదు తత్త్వమే మెఱుగుదు? విశ్వ

జిహ్వ

ఆ. జిహ్వలంపటంబు జీవనంబైయుండు జిహ్వలంపటంబు జీవపోష
జిహ్వచేత నరులు చిక్కినొచ్చిరికాని విశ్వ

క. జిహ్వయురుచులనెకోరును జిహ్వకు మఱియొకటిమీద జింతేశ
దయా జిహ్వకు జింతలు తొలగుట బ్రహ్మము నేననుచును బల్క
బాడిదె వేమా

ఆ. జిహ్వరసమువల్ల జీవంబు బోషించు బ్రహ్మకున్నరసము బాపలేరు
రసము ద్రాగునట్టి రాజులు కలరొ, విశ్వ

నవద్వారములు

సీ. తొమ్మిదివాకిళ్లు తొలంగకశివునకు నెమ్మదిగానుండు నెనయుంబా
డ జెలు కన్నులు ముక్కుంజెలంగినోరును నేడుగుదమునుగుహ్యం
బుం గూడుంజెప్పె అందుం దొమ్మిదితూటులమరచేర్పు అదియునా
ధారముల నాఱు నానంవేసి భేదంబులేకను బెరింగెడి దేహంబు
వాయువు ల్పదితోడ వరుసగాను యుక్తిగల్పించి దేహంబు
నెనయజేసి తన్నుమరపించి లోకంబుతగులుంగలిపి వాడుమరగియు
గానక వరుసగాను బుట్టజేసెను నెలమిరి బుదమి వేమా

జ్ఞానేంద్రియములు

సీ. శ్రవణముల్ గోరును సంగీతసాహిత్య భాషామలయునట్టి పలుకు
లెల్ల చర్మంబు కోరును సరవితోడుత శైత్యముష్ణ కాఠి..
ములను నెపుడు కన్నులుకోరును గరములవర్ణంబులయినట్టి రూప
ముల్ వరుసతోడ నాలుకగోరునునయముతోడుతరుచుల ఒగరు
గారము చేదు నువ్పుబులుసు ముక్కుగోరును గంధము ల్మోదము
తోడ చెవులు చర్మంబు కన్నులు జిహ్వముక్కుయున్నకలిగిన
దీటువంటి దెల్లపాసి తన్నుగనుగొని ఘటియింప దగుర వేమా

కర్మేంద్రియములు

సీ॥ వాక్కుకోరునుమంచి వాగింద్రియములను వనచక్రమంబుల
పయనగాను చేతులుగోరును చలగిదానంబుల నియ్యబుచ్చు
కొనుట నిరవైయుంగు పాదముల్ గోరును పరగ సంచారంబు
బహుదూరమయినను బ్రిద్వారిల్లు మలవిసర్జనములు మహిగుదము
నగోరు వదిలంబుగానెట్టి పద్ధతగును గుహ్యమునుగోరు సంభోగ
కోరికలను నట్టికోరికలెల్లను గట్టిపెట్టి నిన్నుజూచెడివాడెపో
నిర్మలుండు ఘనుడు కైవల్యపదవిని గనును వేమ.

వాగింద్రియము

ఆ॥ వాక్కువలన గలుగు పరముక్తిసౌఖ్యంబు వాక్కువలనగలుగు
పరమఘనత వాక్కువలనగలుగు నెక్కుడైశ్వర్యముల్ విశ్వ
ఆ॥ వాక్కుచేత గర్మవచ్చుచుండగ వాక్కుచేత బోవబాధగిలి
వాక్కుమర్మమెరుగువాడె పోబ్రహ్మంబు విశ్వ

ప్రాణేంద్రియములు

ఆ॥ ఇయ్యబుచ్చుకొనను నింపొందబాడియా నయమునటుచేయ
నలవిగాదు మనసుగాననిలను మరియొకరు లేరును విశ్వ
క॥ దానంబిచ్చిన చేతులు జ్ఞానంబును నరుగనెందుఘనతరముగదా
దానము తమతత్వమనుచు మానవులెంచంగ లేరుమహిలో వేమా

పాదేంద్రియము

ఆ॥ పాదవాయువులను బరగ దేహముమోయు దేహజీవములను దెలియ
మోయు ధరణి పీసిరెంటి దానేలమోయుదో విశ్వ
క॥ పాదమున నడుచునరుడట లేదనగా భూమిదిరుగు తెన్నగవంకే
మైన పోనివచ్చిన సాధన పాదంబునడువ జరుగదు వేమా

—♦ పాయూపేంద్రియము ♦—

ఆ. మలము జారవిడుచు మరిపాయువిధమున మలము చేత బలము
మనుజునకును మలముబిగిసెనేని మరిప్రాణహానియౌ విశ్వ
క. పాయుస్థానగనపానము మాయక నాదారియుండు మలవర్జముదా
చేయకయుండును నెప్పుడు నేమముతో జూడుమయ్య నేర్పుగ వేమ

—♦ గుహ్యేంద్రియము ♦—

ఆ. గుహ్యక్రమముచేత కులములు వర్ధిల్లె గుహ్యక్రమములేక కులము
లేదు గుహ్యక్రమముచేత గొనలేరు మోక్షంబు విశ్వ

—♦ వివిధ విషయములు ♦—

ఆ. చెప్పులోని రాయి చెవిలోని జోరీగ కంటిలోని నలుసు కాలిముల్లు
నింటిలోనిపోరు యింతింతగాదయా విశ్వ
ఆ. ఉసురుతోతిత్తి నిసుమంతయూదిన బంచలోహములను భస్మ
మౌను పెద్దలుసురుమంటె పెనుమంటలెగయురా విశ్వ
ఆ. తేనె తెరలజాడ తేనెటీగ యెఱుంగు సుమరసంబుజాడ భ్రమర
మెఱుగు పరమయోగిజాడ భక్తుండెఱుంగును విశ్వ
ఆ. అనగననగ రాగ మతిశయిల్లుచునుండు దినగదినగ వేము తీయనుండు
సాధనమున బనులు సమకూరు ధరలోన విశ్వ
ఉ. రక్తిగనున్న పాటయని రమ్యముతోడను వ్రాసినట్టి నా
శక్తికొలంది నీ ప్రజలు సర్వసశ్రద్ధతో గూడిపాడినన్
ముక్తియసంగ జెల్వొనరు మోక్షము దారియు నీకు జేకురున్
భక్తితో చిన్మయంబునను బాడుగ జెప్పిన పద్యమ్ము వేమనా
ఆ. బండబూతులాడు పరమనీచుండన్న దండివారిమెప్పి తానెరు
గునా చందనంబు ఘనత పందియే మెఱుగును విశ్వ

— రుచులు —

ఆ|| ఉప్పులేనికూర యొప్పదు రుచులకు పప్పులేనితిండి ఫలములేదు
అప్పులేనివాఁడె యధికసంపన్నుఁడు, విశ్వ.

ఆ|| పప్పులేని కూడు పరుల కసహ్యమౌ నప్పులేనివాఁడె యధికబలుఁడు
చెప్పులేనివాఁడు చెదలసన్యాసిను, విశ్వ.

ఆ|| నేయిలేనికూడు నీయాన కసువది కూరలేనితిండి కుక్కతిండి
ప్రియములేనికూడు పిండపుకూడురా, విశ్వ
పోఁజనాలునాలు పోలిమాండ్లకుచేటు, విశ్వ.

ఆ|| తోకలుగలవాని దొడరి గొంతులుకోసి మోసజీవములను మొదలు తవిర
చి కడమజీవములను గాల్చికతిందురు, విశ్వ.

ఆ|| పక్షిజాతిబట్టి పరగహింసలు బెట్టి కుక్షినిండగూడు కూర్చగాను
వండితినెడివాఁడు వసుధభంగాలుండు విశ్వ.

ఆ|| మాంసము తినకున్న మాటగాదెను కమాంసము తినుపట్టి మాయజీవి
మాంసము చెడిపోవ మాటెట్టులాడు విశ్వ.

ఆ|| ఆరురుచులు వేరు సారంబు నొక్కటి సత్యనిష్ఠ వేరు సత్యమొకటి
పరమబుధులు వేరు భావ్యం బొక్కఁడు, విశ్వ.

క|| నోరెరిగి తాము యేమియు నేరనిజంతువుల జంపి నెమ్మది దినునా
గ్రూరవు సంకరజాతుల మారణమే యందునీక మహిలో వేమా

— తాంబూలము —

ఆ. వంటికంపు కొక్కనొప్పిరాకుండ నాకు పోకసున్న మానధంబు
పెట్టుకున్న నోరు పెనుగబ్బు గొట్టునా, విశ్వ,

క. శిలవృక్షలతల బుట్టిన జలజాతులు ముగ్గురు గూడి చకురతతోడ
స్థలవాకిట రతిచేయగ నిలజనులకు లక్ష్మికరము నిచ్చును వేమా,

—♦ ధనము ♦—

క. ధనమే మూలము జగతికి ధనమే మూలంబు సకల ధర్మంబులకున్
ఘనమే మూలము సిరులకు మనమే మూలంబు ముక్తి మహిమకు వేమా

ఆ. ధనము లేమి యనుట దావానలంబగు దన్ను జెరచు మీరి దాపు జెఱచు
ధనము లేని మదిని దలచనే పావంబు విశ్వ.

ఆ. కలిమి కలిగెనేని కామునిగా జూచు లేమిచేత చేరజిక్క లేవలేని
మదను వంటివాని మూలగా జూతురు, విశ్వ.

ఆ. పూర్వవాసన కలపుణ్యాత్ముల కలిమి యాట చెలమరీతి నూరుచుండు
నెందరికొనగినను నెప్పటియట్టుండు, విశ్వ.

ఆ. కలిగినట్టి యుండు కలుగకయుండదు మరియు లేకపోవు తిరిగి కలుగు
కలిమి నెచట జూడ గారడి యనవచ్చు విశ్వ.

ఆ. భాగ్యవంతురాలు వరుల యాకలి దప్పి తెలిసి పెట్టనేర్చు తనదు
దుష్టభార్య తనయాకలి నె గాని వరుల యాక లెరుగదరయ వేమా.

ఆ. చమురు గల్గు దివ్వె సంతోషమయి వెల్గు ధనము గల్గువాని తలపు
హెచ్చు ధనము తీర తలపు తనుదా నెతీయను, విశ్వ.

ఆ॥ తనకు భాగ్యముండ దక్కువ లేకుండ కలుగు భాగ్యమెల్ల కల్ల
యనుచు నమ్మకముగ జూచు నరుండగు యోగిరా, విశ్వ.

క. భోగంబుల కాశించక రాగద్వేషంబు విడిచి రంగుకరవ రోవేగము
మోహంబును రాగసు నాతండె యోగిరాజగు వేమా.

ఆ. కనియు గానలేడు కదలింపడా నోరు వినియు వినగలేడు విస్మయంబు
సంపదగలవాని సన్నిపాతకమిది విశ్వ.

క. కనియుండియు గనలేకట వినియుండియు వినగలేరు విస్మయమేమో
కవ, గుడ్డియు వినిచెవుడును యనునది లెస్సాయె జనము నవనిని వేమ

ఆ. అర్థవంతు సొమ్ము నాశింతురందరు, అర్థికడసి సొమ్ము వ్యర్థమగును
వ్యర్థమైన సొమ్ము వ్యర్థుల చేరును, విశ్వ.

ఆ॥ దాచినధనమునకు దానును గొడుకును వాంఛపడుటె కాని వట్టి
భ్రమలు భాగ్యహీనునకు ఫలము లభించునా, విశ్వ.

ఆ॥ విబుడైనలేదు విద్యనేర్పినలేదు చదువులందులేదు సంధ్యలేదు
జన్మఫలముకాని జపియించినను లేదు, విశ్వ.

లేమి

క॥ పేదతిక మింతదోషంబేదో యీజగతిలోన నీశ్వరుడైనగున్ జే
దను బొగడవాడును గాదని శవమనుచును చూచుగదరా వేమ.

ఆ॥ తనకులేనివాడు దైవంబుదూరును తనకుగల్గెనేని దైవమేల తనకు
దైవమునకు తగులాట మిట్లుండు, విశ్వ.

ఆ॥ గ్రాసమేమిలేక కడుకష్టమైయున్న విద్యలేలనిలుచు వీలిపోక
పచ్చికుండ నీళ్ళు పట్టననిలుచునా విశ్వ.

ఆ॥ వరగ లేమిచేత బంధువుల్ పగవారు వరగలేమిచేత బరగతప్పు
వరగ లేమిచేత బరతత్వములు దప్పు, విశ్వ.

ఆ॥ పేదవానిబాధ పెనుభూతమైయుండు జూడసట్టిబాధ జూడరాదు
పేదవానిబాధ వివరింపగారాదు విశ్వ.

ఆ॥ ధనములేమిగుణము తప్పవపడవచ్చు ధనములేమికీర్తి తొలగిపోవు
ధనములేమిశుచిని దాటబుద్ధినీయదు ధనములేమిఘనత తప్పువే.

ఆ॥ ధనములేమిసుతులు తప్పులు పట్టుదురు ధనములేక పత్ని దాకని
యుండు గినముతో దిరిగి దాళికైయుండదు, విశ్వ.

ఆ॥ కుట్టవకట్టలేక కూడబెట్టగలేక విడువవమ్ముదవలేక గడవలేకవడుక
లెనివాని పడపీనుగందురు విశ్వ.

ఆ॥ భాగ్యహీనునకు పరుసవేది దొరకదని కనుపుపడదు [illegible]
దాసతో డవచ్చు వడగండ్లు నిలుచునా, విశ్వ.

ఆ॥ అప్పుపడుటరోత హరిహరాదులకైన ముప్పుతోడ చలిమి ముందరోత
తప్పుపట్టి దాడులాటలు బలురోత విశ్వ.

ఆ॥ అప్పువేనివార లధిక సంపన్నులు తప్పులేనివారు ధరను శేష
గొప్ప లేనిబుద్ధి కొంచమైపోవురా విశ్వ..

ఆ॥ చిక్కియున్నవేళ సింగంబునైనను బక్కకుక్కచేరి బాధపెట్టు
బలిమిలేనివేళ పంతంబుచెల్లదు విశ్వ.

—♦ దానధర్మములు ♦—

ఆ॥ ధార్మికునకుగాని ధర్మంబు తెలియదు కష్టజీవి మేలుకానలేడు
నీరుచొరకలోతు నీయాన తెలియదు, విశ్వ.

ఆ॥ అన్నమున్నవాని కన్నంబుపెట్టిన పారజిమ్మువాని ఫలితమేమి ధని
కునకును యిచ్చు దానంబులారీతి విశ్వ.

ఆ॥ ధర్మసత్యములను దన్నకచేయని కర్మజీవి మేలుగాంచలేడు నిర్మల
హృదయుండు నీరూపమైయుండు విశ్వ.

ఆ॥ తండ్రిసొమ్మునైన దాయాది సొమ్మైన బరులసొమ్ములయిన ప్రాప్తి
ధనము దయను దీనులకు దానమిచ్చినవాడె బహుళపుణ్యజనుడు
వరగ వేమా.

ఆ॥ దానిమడుగువాడు ధరలోన నధముడు దానమిచ్చువాడు దైవస
ముడు దానమిడనివాడు ధన్యుండుగాదయా, విశ్వ.

ఆ॥ ధర్మమెరసిపూని ధర్మరాజాదులు నిర్మలంపు నీతి నిలుపుకొనిరి
ధర్మమే నృపులకు దారకయోగంబు విశ్వ.

ఆ॥ అన్నిదానములందు నన్నదానము గొప్పకన్నతల్లికంటె ఘనత
లేదు ఎన్న గురువుకంటె నెక్కుడవలేదయా, విశ్వ.

ఆ॥ ఇంచుకంతయున్న యీశ్వరార్పణమన్న పుణ్యలోకములకుపోవ్రు
నవుడు అన్నదానంబునకు నధికంబులేదయా, విశ్వ.

ఆ॥ దానములకు నన్నదానము దొడ్డది గానముల సామగానమెచ్చు
ధ్యానములకు శివుని ధ్యానము శ్రేష్ఠంబు విశ్వ

ఆ॥ ఆకలన్నవాని కన్నంబుపెట్టిన వాయసీకర్పితముగ నారగించుధన
హీనునకీ దానంబురీతిని విశ్వ

ఆ॥ ఇన్నిదానంబులను నేదానమెక్కువ అన దానముకన్న నధికమేది
కన్నది కన దిగగాన్పించు నారూపు విశ్వ

ఆ॥ తానుజన్మమగుట ధర్మంబుచేయగ కర్మగతిని యముడు కష్ట
పరచు కర్మధర్మములను గనుపీర బ్రహ్మంబు విశ్వ

ఆ॥ తనదుసొమ్ముకాద దానమివ్వగవచ్చు నవనిదొడ్డగాద దవనిమీద
నదుర బెదురులేని నన్యులసొమ్ములదానమీయరాదుధరను వేమ

ఆ॥ వలయునన్న రాదు వల దన్నపోవదు తానుచేసినట్టి దానఫలము
ఉల్లమందు వగవకుండుట యోగంబు విశ్వ

ఆ॥ దానధర్మములను దయయు సత్యమునీతి వినయ ధైర్యధుర్యవితర
ణము రాజుపాలిటికివి రాజయోగంబులు విశ్వ

ఆ॥ తనదు భ్రాతలెల్లదానంబుచేయగ తనకుగలదటంచు తలపరాదు
తనదుకాలుగోయ తనతమ్ము డేచ్చునా విశ్వ

ఆ॥ అరయనా స్త్రీయనక నద్దమాటాడక పట్టబడక మనిని తన్నుకొనక
తన్నుగాదనుకొని తాబెట్టవలెనయా విశ్వ

ఆ॥ పెట్టిపోయలేని వట్టినరులు భూమి పుట్టనేమివారు గిట్టనేమి పుట్ట
లోనచదలు పుట్టవా దిట్టవా విశ్వ

క॥ ఇచ్చేవారలనెవద హెచ్చేదేకానిలేమి యేలాకల్గుగ యచ్చల
పసిరు చల్లిన విచ్చలవిడి వచ్చుచుండు వినరా వేమా

క॥ భూతిలేసిలలాజ భూతంబుగాతుర్లు రీతిలేనిపోటురాతివేటు దాత
లేని కొంప దయ్యాలకొంపరా విశ్వ

ఆ॥ దానమింతొ జేసి ధరజేరు నొకవంక మానమెంచి తేను మాయ-
దగులు జ్ఞానము మదినిడగ ఖరవైరులను గెల్చు విశ్వ

క॥ ధర్మార్థకామమోక్షము నిర్మలమతి తెలియగాక యితరులతరమా
యర్మిలిల దిగిచూచిన గర్మలకును లేదు ముక్తి గదరా, వేమా

ఆ॥ తోడబుట్టువు దొడరి ధర్మము సేయ తనకు గలదటంచు దలచ
వలదు తనదు కాలు గోయడము వారి కాళ్ళలో రక్తమేల వచ్చురమర వే

క॥ ఆకొన్న యతిథి శివుడని కాంకించుక లేకమదిని గరుణాన్వితుడై పో
కంతయన్న మిడినను నూకొని యా యముని గొట్టనువమిది వేమ

ఆ॥ పరులదత్తమిట్లు పాలన జేసిన నిలువదత్తమునకు నినుమడించు
నొకరికిచ్చు దాన మకట కాదొంగిలి పరుల కీయగలద ఫలము వే

ఆ॥ దానధర్మములకు దగనేడు రేపని కాలవ్యయము చేయ గష్టబ
డుదు తాను సేమియగునొ తనబ్రతుకేమౌనొ మాయ దెలియ
లేడు మహిని వేమ.

ఆ॥ దాతలేని కొంప దయ్యాల పెనువాడ నీతిలేని మాట రాతి వేటు
ప్రీతిలేని లంజ పీనుగై తోచురా విశ్వ

ఆ॥ ధర్మమన్న వినరు తమునమ్మి భూవరుల్ యముని వారు వచ్చి
యడలునించి చొచ్చి కట్ట తమరు జొరబారగలరొకో విశ్వ

ఆ॥ లలితవిద్యభువిని గలిగి ఫలమేమి వితరణంబు లేక వెలయ దదు
నారగింపులోన నాజ్యంబె లేనట్లు విశ్వ

ఆ॥ దాన మొనగకున్న ధాన్యంబు మదిహెచ్చు ధ్యానమొనరకున్న
జనును తెలివి తెలివికన్న నాశ తెగవేసినది హెచ్చు విశ్వ

ఆ॥ ఎంతకదుపైన నెంగిలియన్నంబు పరులకిడను ధర్మపరుల జూచి నిల
ను బడినయట్టి యెంగిలాకులు నాకు కుక్కలై పుట్టుదురు కూడి వేమ

ఆ॥ పెట్టువారలెవరు కట్టని దెవ్వరు పెట్టిపెట్టనట్టి దిట్టలెవరు పట్టు
దప్పకుండ భావించ జూడరా విశ్వ

ఆ॥ పెట్టినంతఫలము పెక్కండ్రకువహాతి చేయుచున్నదాని జెరుపకున్న
బెండ్లిచేయునంత పెద్దఫలంబురా విశ్వ

ఆ॥ పరులనిందజేసి పరులనావారని ఆస్థమస్థిరమని తెలియలేక పరగ
మిత్తుచేత బట్టుకపెట్టిరా పెట్టుగాను కట్టిపెట్టువేమ

ఆ॥ తానుబలిమిబెట్టకమున్దామే కల్లు నడుగనిడిన దాము నడుగ
గల్లునింపదీపివాని కొందును గలుగదు విశ్వ

— వ్యాధులు ఔషధములు —

ఆ॥ వ్యాధి కలిగెనేని వైద్యునిచేమందు తీసుకొని కగాంతీరదేందు మందు
నంటిమునను మనుజాడు గాలె విశ్వ

ఆ॥ వ్యాధి కలిగెనేని వైద్యునిచే మందు తీసి తినినగాని తీరదది దుచేత
దీపమిడక చీకటిపోవునా? విశ్వ

ఆ॥ రోగియైనవాడు రోగినెఱుంగును రోగినరసిచూచి రూఢిగాను
రోగికిడినరాగి బంగారమౌను విశ్వ

క॥ మందుదిన పోటుపోనున, మందుదినం జేయుపొలితి సుహింసోదల
పక మందుదినగురోగము మందుదినంగలుగు పుష్టినుహింలోవే

ఆ॥ ఉక్కుబడ్డదిన్న మద్దిపిగా జేయు సుక్కబడ్డదిన్న నడుగువ్యాధి
ఉక్కు బడకయున్న నుర్విపైకల్పించు విశ్వ

ఆ॥ ఉక్కుసుధగచేసి యుంచితినెడివాడు యుక్కుతానుగూడియుండు
జగతి ఉక్కుసున్నము దిన నెక్కడికల్పంబు విశ్వ

ఆ॥ ఉక్కుసున్నము దినసుఘుగను కష్టంబు ఉక్కుసున్నముదిన సుఖ
ము తుంటయు సుక్కుసున్నముదిన నుకుగునా కర్మములే విశ్వ

ఆ॥ ఉక్కుదిన్నవాడు ఉర్విపైసిద్ధుండు ఇక్కుదిన్నవాడు నుండుజగతి
ఉక్కుసున్నముదిన నెక్కడికల్పంబు విశ్వ

క॥ సున్నమును తిన్నవానికి సున్నతమగు స్వర్గమేదియుండునుజూడన్
వన్నెకుమించెడుసున్నము సున్నతమగు బ్రహ్మమునకునుపమవి వేమ
క॥ కాంతభస్మముచేసిన శాంతులకజ్ఞానసంఖ్య నంజీవగుచుం
గాంతదలపకయుండిన శాంతముగా నొకరిదేహ చరితము వేమా
ఆ॥ కాంతసింధురంబుకడుపిత్తవ్యాధికి నొనరు తేనెతోడనె నగబడిన
తనదు దేహబలిమి ధన్యమైయుండురా విశ్వ
ఆ॥ ఆకాసుధముకన్న నతిశయంబైనట్టి కల్పమేగలుగును గావకంబు
ఆయసున్నముదిన నంధకారహుడంగు విశ్వ

— మనసు —

ఆ॥ శివునిమీదమనసుస్థిరముగానుండినగా మోహముమరయగానునేను
శివునిమీదమనసు చింతదప్పకాకాదుకాదుకాదు కాదు వేమ
ఆ॥ మనసులోనబుట్టు మరికోర్కెలన్నియుకోర్కెలందుము క్తిపడరు
పడదు మనసు బ్రహ్మమనుచు మదినెరుంగలేరు విశ్వ
ఆ॥ కడుపుచిచ్చుచేత కామానలముచేత క్రోధవహ్నిచేతకుటిలపడక
యొక్కమనసుతోడ నున్నముక్తిరా విశ్వ
ఆ॥ పొంకమైనమనసు పోసికనర్వేసుం వంకనిలుపువాడు వంశవరుడు
వంకనిలుపకున్న వచ్చుపాపదలు విశ్వ
ఆ॥ దిరుగవలయుమనసు దిరిగినయందాక దిరిగియుండాకమనసుదిరుగ
వలయు తిరిగి విరిగెనేని దేవుండు తానౌను విశ్వ
ఆ॥ మనసునిల్పినట్టి మర్మసుజ్ఞానులు గదిమమోహవనము గన్నవారు
చెట్టుబెట్టి ఫలము చేకొనకుందురా విశ్వ
ఆ॥ మనసునందు ముక్తిమలయుచు నుండగ మనసునెరుగలేకమనుజు
లెల్ల మనసు నంటలేక మాయమైపోదురు విశ్వ
ఆ॥ ఒక్కమనసుతోడ నున్నది సకలంబు తిక్కబట్టినరులదిరుగలేరు
ఇక్కవెతికి నడుమ నొక్కడే వాలడా విశ్వ

ఆ॥ మనసుపూని గెలిచి మనసులో సుఖించి కడుమోదపడము గను
నువాడు చెట్టుబెట్టఫలము చేకూరకుండునా, విశ్వ.

ఆ॥ మనసులోనిశివుని మానకనిల్పిన యోగియింద్రు వానినుర్విలోన
శివునికలపలేని చిత్తంబదేలనో, విశ్వ.

ఆ॥ మనసులోనముక్తి మరియొకచోటను వెదుకబోవువాడు వెర్రి
వాడు గొర్రెజంకబెట్టి గొల్లవెదకురీతి, విశ్వ.

ఆ॥ ప్రాణుదిద్దవచ్చు మరివంకలేకుండ దిద్దవచ్చురాలు తిన్నగాను
మనసుదిద్దరాదు మరివంకలేకుండ, విశ్వ.

ఆ॥ ఇనుము విరిగెనేని యినుమారు ముమ్మారు గాచి యతుకవచ్చు
గ్రమముగాను మనసువిరిగెనేని మరియతుకరాదయా, విశ్వ.

ఆ॥ మనసునిలుపలేని మాయానువర్తకులు మనసువడుదురొక్క
మగువమీద నిట్టివ్యర్థజన్మ మీబ్రతుకేటికి, విశ్వ.

ఆ॥ తరచు తనువుబాసి తరితోటనుమరచి పరమునందు మనసు బదిల
పరచి గరిమనున్నయట్టి ఘరితెందును గలరొక, విశ్వ.

ఆ॥ నీటిలోనివ్రాత నిలుపకయున్నట్లు సాటిలేనిజగతి పరము లేదు
మాటకెల్ల మనసు మరచి కోరుచునుండు విశ్వ.

ఆ॥ మాటలాడవచ్చు మనసు నిల్పగరాదు తెలుపవచ్చుదన్ను తెలియ
రాదు భుజియపట్టవచ్చు శూరుండుగారాదు విశ్వ.

ఆ॥ ఇదియొక పరమటంచు నితరచింతలువీడి మనసుచెదరనీక మట్టు
పట్టి కొదవలేక సలుప కోర్కెలుపండును, విశ్వ.

ఆ॥ ధాత్రిజనులకైన జగనెరిగించిన నొనర హరునెఱుంగు నువను
దొకటి మనసు చెదరనీక మహిమతో జూచుటే, విశ్వ.

ఆ॥ ఆత్మబుద్ధివలన సఖిలంబుతానయ్యె జీవబుద్ధివలన జీవుడయ్యె
మోహబుద్ధివలన ముదితలదర్శించె, విశ్వ.

ఆ॥ తరుణియున్న గన్నతనయుని జూచిన చోరునికళలుమించి మీఁసు
పారు పాపజాతిమనసు పట్టఁటవచ్చునా విశ్వ.

ఆ॥ చంద్రుడట్టివాడె శాపవశంబున కళలహీనవృత్తిగలిగెగదర
పుడమిజనులకెల్ల బుద్ధులిట్లుండురా, విశ్వ.

క॥ మనసునవలము రెంటికిఘనమునుగొంచెం. బుదెలియుగాన తెలుసుమ్మా
కనుమూసి తెరచినంత నెఘనమై వివరించు మనసుకానదు వేమా.

క॥ మనసే మాయామృగమై మనసే మాయైనదాని మరిపోకుండన్
మనసున మనసును జంపిన మననందేముక్తిగలదుమహిలో వేమా.

ఆ॥ కప్పురంబుమనసు కాంతిఁంచుయోగికి జ్ఞానదీపశిఖయు దాటించు
గానవచ్చునాత్మ గ్రమమాణమైయుండు విశ్వ.

ఆ॥ మంచిరుచులుకోరు మంచి స్త్రీనుగోరు మనసు చెడ్డదెంతో
మనసాకాని యించుకంతయైన నేలనింపఁచదు విశ్వ.

ఆ॥ మనసుశివునిమీద మరితాళి జాళిమా గుక్కపంది శివులగాఁ
చేసి కుక్కవంటి పావగుణముని తెలిపెదురు, విశ్వ.

— దేవుడు దేవళము —

ఆ॥ తానునిలుచుచోట దైవంబు లేదని పోదురు జనులు తిరుపతులు
తిరుగ గీమువీడిచేతి సొమ్ముల్లబో జేసిచెడిగృహంబు తాను జేరువేమ

క॥ గంగాధరుడేదైవము సంగీతమువౌపులకింపు సర్వజ్ఞులకన్ బంగార
మె యుపభోగం బంగజుడే మృత్యుహేతు వరయుగ వేమా.

ఆ॥ దూరయోచనలకు దూరమే దైవంబు తనువుదూరమైతె తగులు
నవుడు జీవిదవ్వుచేయ దేవుడైనిల్వురా విశ్వ.

క॥ నిఖిలాకారు డనంతుడు నిఖిలంబును సర్వసాక్షి నిజముదానె నిఖి
లంబు నిర్వికారుడు నిఖిలంబున బ్రహ్మమగును నిజముగ వేమ.

ఆ॥ సందుదైనవాని యిందునందకుండునన్ని తావులందుపారునివలెను
దెలియువారికెల్ల దేవుడై కనిపించు విశ్వ.

ఆ॥ ఒక్కప్రొద్దునుండి మొగి నీళ్ళమునిగియు కూటువంటి వేల్పు గడు
వుచునుచు దానినోరుగొట్టి తాముదితిందురు. విశ్వ

ఆ॥ ఎంతవేల్పుకైన నెనగ నైవేద్యంబు వాసనచెడకుండ వండలేరు
మీదిమీదనుచు మింగేరు గ్రుక్కిళ్ళు, విశ్వ

ఆ॥ వెన్నచేతపట్టి వివరంబు తెలియక ఘృతమునడిగినట్టి కూళభంగి
తాను దైవమయ్యు దైవాలగొలుచుటా, విశ్వ.

—♦ షట్చక్రవర్తులు—షోడశమహారాజులు ♦—

ఆ॥ ధరం జక్రవర్తులార్గురు వరగంగా రాజులెన్న బదునార్గురు తా
నెలయోధులు వీరేనని తెలియక మును వెనకజూచి వెదకరవేమ

ఆ॥ అనృత మాడలేక యల హరిశ్చంద్రుండు నాలుబిడ్డనమ్మె నాతండు
కూడ మాలవానికపుడు మతిపోకున్నెయుండు విశ్వ

ఆ॥ నలుడు దమయంతి ననువుగా బొగ్గాడి పుష్కరునికినోడి భూమి
విడిచి భార్యతోడ దాను బహు పేదవారలై యడవి దిరుగలేదె
యపుడు వేమా.

ఆ॥ పుడమి ధర్మముగను బురుకుత్సుడనురాజు ధర్మ మనునరించి
ధాత్రినేలి తనకు గాసివేళ దాబడె కష్టముల్, విశ్వ.

ఆ॥ పాండుగ ధరలోన మును పురూరవ రేడు ధర్మమేజయమని తనరి
యుండె దనదు కాలగతిని దానెఱుగలేక మదనుచేత జిక్కి
మరిగె వేమా.

ఆ॥ సగరు డుర్వి రాజచక్రవర్తియటంచు బరులు తన్నుబొగడ
బ్రతుకుచుండె నిట్టుల విధి వీరికెందుకు రావలె విశ్వ.

ఆ॥ కార్తవీర్యునంటి ఘనులెవ్వరునులేరు వీరశౌర్యమునను. విప్రవీగ
బరశురాముచేత బాధలను వడిచచ్చె, విశ్వ.

సీ॥ గయుఁడంబరీషుండుఘన శశిబిందుఁడుదశరథుపృథుఁడుమరుత్తు
డుండు భరత మహాపుత్రుడు బరఁగ శ్రీరాముండు నా దిలీప
నగరులవన మఱియు భార్గవుండు యయాతి వరగ భగీరథుఁడు
దల శిబిమాంధాత లమర భువిని నిట్టువంటి నృపతులు నేర్పుర
దొమ్మిదిఁ బదునార్గురు నృపులు ప్రబలిరిలను ఇట్టి యోధాన
యోధులయ్యులను బుట్టి గట్టిగా నుండు వేళను గడచిరపుడు మం
డలంబుఁ గానక మరచి రంత తెలిసి నడచినవారెవో తీరువేమ.

ఆ॥ పలికి బొంకలేక భల్లాణరాజపుడువడలిగూర్చి యిచ్చెఁబరునకపుడు
బాళిమీరఁ దుదకు బాలుఁడై యుండురా విశ్వ.

ఆ॥ దశరథుండు రాము ధరణికిఁ బట్టంబు గట్టఁదలచె నతనికట్టె
జనులు తలంపుకొలది గాదు దైవికమది వేరె, విశ్వ.

ఆ॥ మొలత నడవినుంచి మృగము వెంటనెపోయె రామభద్రుడెంతో
రసికుడయ్యు బాలుపుడప్పు వేళ బుద్ధులట్లుండురా, విశ్వ.

ఆ॥ కనకమృగము భువిని గల్గుట వినలేదొ రాము డెటులగల్గురాజా
కాడె చేదు కాలమునకు చెడుబుద్ధిపుట్టించు, విశ్వ.

ఆ॥ ఎంతచేసిచేసి యేపాటుపడినను రాచకృపలు నమ్మరాదుసుమ్ము
పాపముతోడి చెలిమి పదివేలుచెప్పిన విశ్వ.

ఆ॥ పుడమి యుప్పరంబు బురికొల్పజగములు రక్షసేయగల్గు రాజు
లెవరు మహింపతియనుపేర మనుజులకీడదో? విశ్వ.

ఆ॥ దుండగీడుకొడుకు కొండీలు చెలికాడు బందరాజుకును బహుగు
మంత్రి కొండముచ్చునకును కోతిపేరఁటాలు, విశ్వ.

— మేల్కొడులు —

ఆ॥ తనకు మేలుఁజేయు తాఁదెలియఁగనేర్చు నెలమితోడ గుక్క యెఱుకతో
భువిని తనకుఁ జేయుమేలు తాఁదెలియఁగలేనిమనుజుఁడెంతఖలుఁడో
మహిని వేమ.

ఆ॥ ఒకరికీడు వేత యొక్కటికియివ్వదు యొక్కరిమేలు వేతయొకరి
కీడు చొట్టచేలువాడు సుమ్మొవ్వడును గీడు విశ్వ
ఆ॥ వానివర్తనలును వరుసలు మర్యాద దప్పి నడిచెనేని దగులుగీడు
వదలకవుడు తాకునది తప్పితే మతిమసలితనమునైనమునుగు వే
ఆ॥ అధికశక్తిచేత మొదటిసామ్మొకడు హానికదుసామ్మొకన్న గొంత
హాని మొదటిపతుమునను మూలకర్తకుహాని విశ్వ
ఆ॥ హానికలుగునాడు యధికస్థలుగలుగు హానిలేనివానినగయలేదు
హానితెలియువాడు యతడెహో శివయోగి విశ్వ
ఆ॥ పట్టువస్త్రములను వరగ భూమధనముల గుమవలిడు కొల్లగొదువ
పద్దు లనుభవింపగూడ దదడెంతవాడైన విశ్వ
ఆ॥ ఇహామునందు జాల యిడుములు పడినను బడుగుపొందగలడె వర
మ పదవి పేద కసువృపమునె వృథివివైభాగ్యంబు? విశ్వ

— ♦ కల్ల—నిజములు ♦ —

ఆ॥ కల్లలాడువాని గ్రామకర్తయెరుగు సత్యమాడువానిస్వామియెరుగు
బెక్కుతిండిపోతు బెండ్లామెరుగునా విశ్వ
ఆ॥ నిజమువరుసనెరిగి నిర్గుణాత్వంబందబలుకులోని శబ్దములదెలియ
బలుకకుండువాడె పరమాత్మ యగునురా విశ్వ
ఆ॥ నిజములాడువాడు నిర్మలుండైయుండు నిజములాడువాడు నీతి
పరుడు నిజమువల్కకున్న నీచచండాలుండు విశ్వ
ఆ॥ కల్లలాడుకంటె కష్టంబు మరిలేదు కష్టమొప్పను కీడుగలుగజేయు
ద్విజుడ ననుట జూట ద్రిమ్మరితన మది విశ్వ
క॥ కల్లను పలికెడి నరులకు దెల్లమిగా బ్రహ్మవిద్య తెలుపుట యెల్లన్
జల్లను పాలను గలిపిన జల్లకుతోనంటినట్లు సహజము వేమా
ఆ॥ పుట్టను చెరగంగ బుట్టడైనను జిక్కిపొల్లుపిత్తులలందుభూమిలోన
నాడితప్పుమాట యంతకుస్వల్పమే విశ్వ

ఆ॥ నిజములాడువాని నిందించు జగమెల్ల నిజములాడరాదు నీచులొద్ద
నిజము చెప్పవలె నిర్మలులను గూడి విశ్వ
ఆ॥ ఆడి తప్పువార లభిమానహీనులు గోడెరుగవాడు కొద్దిగాడు
కూడికీడుచేయు గ్రూరుండు దలపోయ విశ్వ
ఆ॥ నిజము కల్లరెండు నీలకంఠుడెరుంగు నిజములాడకున్న నీతివప్పు
నిజములాడునపుడు నీరూపమైనిల్చు విశ్వ
ఆ॥ తరచుకల్లలాడు ధరణిరాజులయిండ్లం వేళ లక్ష్మి వెడలపోవు
నోటికుండలోన నుండునే నీరము విశ్వ
ఆ॥ కల్లనిజములెల్లం గరకంఠుడెరుగును నీరువల్లమెరుగు నిజముగాను
తల్లితా నెరుగును తనయుని జన్మంబు విశ్వ

—♦ బాగోగులు ♦—

ఆ॥ ఓగునోగు మెచ్చు నొనరంగ నజ్ఞాని భావమిచ్చి మెచ్చు బరయ
లబ్ధు పంది బురదమెచ్చు బన్నీరుమెచ్చునా విశ్వ.
ఆ॥ వేము బాలుబోసి ప్రేమతో బెంచిన జేదునుడగి తీపుజెందబోదు
ఓగునోగుగాక నుచితజ్ఞు డెట్లవును? విశ్వ.
ఆ॥ కూళ్లమెచ్చి గుణవంతుజెడనాడు నట్టివారిమెచ్చు రెట్టివారు
మ్రాను దూలమునకు జ్ఞానంబు దెలియునా? విశ్వ.
ఆ॥ రేగుపుచ్చకాయ రేయెల్లదన్నిన మురగదంతకంత బెరుగుగాక
యొరుల ఛీయనంగ నోగు సిగ్గొందునా? విశ్వ.
ఆ॥ ద్రోహబుద్ధినైన దొంగరికమునైన జటలనైన సాహసమునైన
సంపద దధికమువలస సాధింప దగుడొప్పు బడుగు కిడుట బాగు
వడును వేమ.

ఆ॥ ఓగుబాగెరుగని యుత్తమాధమునందు నిలను శుద్ధిజనము నెంచు
కోల మృగముతోడ గుక్క మొఱిగిన సామ్యమా విశ్వ

—♦ అల్పాధికులు ♦—

ఆ॥ ఆదికాలమునను నల్పుడేమియెరుంగు జెప్పలేఁడుగాన తప్పవట్టు
ద్రోయనేర్చుకుక్క దొంతులు పేర్చునా? విశ్వ

ఆ॥ అధికమతులతోడ నాప్తులతోడను వదువుగురు తెఱంగి పలుకకున్న
వచ్చుజెడ్డతనము హెచ్చుగా గాంభీర్యహాని చెందు తనకు నవుడు వే

ఆ॥ అధముడయినవాడు యధికుని జేపట్టి సతనిమాలి నడచునవని
లోన గజపతింట గ్రుడ్డి గవ్వలు చెల్లవా? విశ్వ

ఆ॥ అధికుడయినవాని కధికారమిచ్చిన నచటివారినెల్లనాదరించు
జెఱకుదిన్ననోరు చేదారగించునా విశ్వ

ఆ॥ గుణహీనజనుని గుణము చగానేల, బుద్ధిలేనివాని పూజలేలమన
సులేనతనికి మంత్రంబులేలను విశ్వ

—♦ ఆకలి పశ్న ♦—

ఆ॥ కావుకావుమనుచు గరుణతో నేడ్చుచు శిశువు తుత్తుచేరజిక్క
చొక్కుబాల నిచ్చునట్టి వడతికి బుణ్యంబు విశ్వ

—♦ బుద్ధి ♦—

ఆ॥ ఆత్మబుద్ధివలన నఖిలంబు దానయ్యె జీవబుద్ధివలన జీవుడయ్యె
మోహబుద్ధివలన ముదితపై దలవయ్యె విశ్వ

ఆ॥ బుద్ధియుతునకేల పొసగనే సఖ్యంబు భాగ్యవాదికేల కడుచలంబు
కుచ్చుకూనకు నేల గురుదేవభక్తి విశ్వ

ఆ॥ ఇంతవగవనేల యేకాంతబుద్ధిని హరిహరాదులందు నాశలుడిగి
శాంతబుద్ధినుండ నమకూరు సౌఖ్యంబు విశ్వ

హీనగుణమువాని నిటుచేరనిచ్చిన నెంతవారికైన నిడుములగును
ఈగకడుపుజొచ్చి యిట్టట్టు జేయదే? విశ్వ

ఆ॥ హీననరునితోడ స..తు..త డను వాండ్రతోడ ప్రభుతోడ
బ్రాహ్మణులతో బ్రహ్మజ్ఞుతోడను వైపుదెలిసి పలుకవలయు వేమ

— విరోధులు —

ఆ॥ శత్రువులను సం.. ..ర.. ఖండించి మిత్రవర్గమునకు మేలు చేసి
..డి వెలుగుచు ..పి..యుధ్య..ముసద్గ..లుపు ..ము ..యుడు ..

ఆ॥ ..ధ..ను..ప .. .. ర్గుంయులు నిల్ల స..శ..బు లే..నాధు ..
జె.. ..ద..మి.. చే..త ప ..? విశ్వ

ఆ॥ శత్రువులను [illegible] బువహించి కృత్యములను నడుపు
నిత్య..డెరిగి సత్య..జేగియున్న సాధించునెటువంటి పురుషుడైన
గడగి వరుస వేమ

ఆ॥ చదివిన మానవులను జేపట్టి రక్షించి కడగు జేర్చునట్టి ఘనులు తలప
గరము పుణ్యము..లు గ..శివుసన్నిధి నడ తెగనె యుందురె ప్రభువె

ఆ॥ చంపదగినయట్టి శత్రువు తనచేత జిక్కె నేని కీడు చేయరాదు
పొసగ మేలుచేసి పొమ్మనుటే చాలు విశ్వ

ఆ॥ గువ్వ శోరకు మేను గోసిచ్చి శిబిరాజు హా రవిడువలేక కీర్తికెక్కె
నోగునెంచబోరు నుపకారమెంతురు విశ్వ

ఆ॥ దూరమున శత్రుసుండిన వెతవాడున్నచోట వెదుకగవలెనా
ఆటెంటను తావ్రాసిన భారమ్ము వేసినట్లు. వదురా వేమా

— వైష్ణవులు —

ఆ॥ గతిడ సేవసేసి ఘనులతో భుజియింప వలెనటంచు వాంఛ
గోరి పలుకుచుండు దుగాని భావంబుగానడు విశ్వ

ఆ॥ అందునిందుననక అంతటఁ బయలందును విష్ణునమరయాండము నెలంతా
భువిని వెనుక చక్రిలును విష్ణుగర్భంబులో విశ్వ

ఆ॥ విష్ణుగర్భమందు వెలసెను లోకాలు అందుసకలజీవు లవుఁగాన
ప్రాణికోటులెల్ల వరగవైష్ణవులయా, విశ్వ.

— ♦ రాజులు ♦ —

ఆ॥ ఎంతచేసిచేసి యేపాటువడినను రాచకృపలు నమ్మరాదుసుమ్ము
పాపముతోడిచెల్మి పదివేలు జెప్పిన విశ్వ.

ఆ॥ ధనములేకయున్న ధైర్యంబు నిలువదు ధైర్యమొదవనేని ధనము
లేదు ధనము ధైర్యమరయ దగ భూమిపతులకు విశ్వ.

ఆ॥ పుడమి యొప్పరంబు పురికొనెజగములు రక్షసేయఁగల్గురాజులేవ
రు మహిపతి యనుపేరు మనుజుని కేలదో? విశ్వ.

ఆ॥ చంపదగినరాజు చవుపగ్గలంబిచ్చు జెఱుపదగినవాడు చెలిమి
జేయు గరువనున్నపాము నెఱగాచుకొనియుండు విశ్వ.

— ♦ దినము ♦

క॥ ఒకదినమును నొకనెలయును సగణితముగ నొక్కయేడు నరులకు
నటులా యుగయుగముల కీలెక్కలు పొగడొందును జగములందు
బొలుపుగ వేమా.

క॥ దినమొక్కటి పడచును మఱియినచంద్రి సర్వములిల నిరువది
యొకవెయ్యవగా నార్యూరనుచును మనమున దెలియంగవలయు
మహిలో వేమా.

ఆ॥ ఈశ్వరంబులన్ని యేడుపాళ్ళుగజేసి యేడుమూర్తుల కవియిచ్చి
వేసి నిత్యకర్మమునను నిలుచురా నెరయోగి విశ్వ.

క॥ వరగును గాలి నభయుంబున నెఱయంగా భూమియందు నీరందు
గదా దరిదాపుల వేఱొకటియురవుకొనుం దేజమట్లెయెల్లడ వేమా

ఆ॥ కరతలంబునెత్తి కాలునదిమిపట్టి ఊర్ధ్వదృష్టిచేతనొనరనిల్పి నవ్వ
మైతనరుట చాల యాయువుగల్గు విశ్వ.

ఆ॥ ఏడు నైదునారు నేఁబది తొమ్మిది యేమికట్టునుఁ డిమెంతటిరుగు
వాడివాడి యెంతవాడరా యదియేమొ విశ్వ.

—♦ వారము ♦—

ఆ॥ ఆదిసోమ భౌమ బుధులాదిగాఁగూడి గురుడు శుక్రశనియు
గురుతులెన్న ఎన్నిదినములైన నిలనొక్కదివసమే విశ్వ,

—♦ లోకము ♦—

ఆ॥ లోకమందుబుట్టి లోకమందే పెరిగి లోకవిభవమార్గ లోక
జనుడు లోకమందె చవికిలోఁబడి చెడిపోవు విశ్వ.

ఆ॥ ఇంద్రలోకమనగ నింద్రజాలమనగ నింద్రవిద్యలనగ నిన్ని
యొకటియుగమున నరులు కానరు భ్రమచేత విశ్వ,

ఆ॥ విశ్వమనగనే వివరించి చూడుడీ విశ్వమైనదుచేత వెలయుచుండు
విశ్వము మదిలోన వెదకి వీక్షించుడీ విశ్వ.

క॥ లోకము తను ఛీ యనగా లోకముగా ఛీయనడి లోకములోన
లోకము తనలోనుండుట లోకము నెంచగ ముక్తిలోకము వేమ

ఆ॥ తనదుకర్మచేత దానులోకమునలోన దనదు తల్లిగర్భమునను
బుట్టి తన్నుమఱచి తానుతనువని చెడునయా విశ్వ,

—♦ మాత్సరము ♦—

ఆ॥ మత్సరంబు మదము మమకార మనెడి వ్యసనములను దగిలి
మసలబోక నరులకుపకరించు పరముపనగు పాయ్మ విశ్వ.

క॥ కథలనగా మనుచక్కని కథలెన్నియు చదివిచదివి కలవరపడగా
[illegible]థిలిని మృతమికనిక్కము మూదమున బ్రహ్మాంబునంటము క్తిర వే

ఆ॥ ఆలుసుతులు ధనము లకయుంగ నవనిమోహమదముచేతమోస
పోను కాలుండరసి నవుకు కనలేక చెడుదురు విశ్వ
ఆ॥ మును దెలిసినవారు ముదనష్టమైరిల దిరిగి చెప్పి తనుచు దిట్ట
వలదు తెలిచుజెప్పిన మటి తెలుసుకో లేరయా విశ్వ

—— కామము ——

ఆ॥ కామియైన నరుడు ఘనుడు గాడాయెనే కామిగాడుకృష్ణస్వామి
ముందు కామిగాని జనుడు గణపతి కాడాకో విశ్వ
ఆ॥ కామిగానివాడు కవిగాడు రవిగాడు కామిగాకమోక్షకామికాడు
కామియైనవాడు కవియగు రవియగు విశ్వ
ఆ॥ హీనుడగుట బుడమి నింద్రుడు కామియై మారుపట్లుదాల్చి
మడిసిపోడె బ్రహ్మకామియగుచు భంగంబుపడలేడె విశ్వ
ఆ॥ కడువిచిత్ర పురయ గామినియంత్రంబు వువ్వుబోడి చుక్క మొట్ట
నంగ నరులకాతుణమున నరనొక్క బుట్టురా విశ్వ
ఆ॥ కాముడయిన నరుడు కామసిద్ధివహించి కామిగాని బ్రహ్మ కాడు
డయ్యోగాముడయిన బ్రహ్మకల్పంబు తలకెక్క విశ్వ
ఆ॥ కడకతోడ నరులు కామంబుగట్టి జిత్తమునను చికిలి చిత్రరూపు
కైనడి నిలనుండు ఘనుడాతడేసుమ్మీయుడవిచుందో పల్లెనుందో
వేమా

—— క్రోధము ——

ఆ॥ కామక్రోధములను గలిగియుండునరులు ఇష్టదేవగురుని లెరుగ
లేరు ఇష్టమెఱుగునతడు ఇలమించి బుధుడౌను విశ్వ
క॥ పగలుగ నాశలుడుగును భోగము డిగిన త్రిగుణంబులు మోక్ష
తెరువగు వేమా
ఆ॥ గంగపాలుదాను గదలనిగతితోడ ముఱికివాగు పాఱు మోతతోడ
తోడ వారలు క్రోధమడుగదోషికే క్రోధంబు విశ్వ

— లోభము —

ఆ॥ లోభివాని జంప లోకంబులోపల మందు వేఱె లేదు మఱియుగలదు
పైక మడుగు నంత భగ్గున బడిచచ్చు విశ్వ

ఆ॥ ఇరుగుపొరుగువారి కీయనంపదజూచి తమకు లేదటన్న ధర్మ
మేమి? ధర్మమున్న దొల్లితజన్మక చచ్చిరికర్మఫలము నేడుగలిగెనే

ఆ॥ లోభ మోహములను ప్రాభవములు దప్పు దలచినవనుతెల్ల దప్పి
చనును తా నొకటి దలప దైవమొండు దలంచు విశ్వ

ఆ॥ కలిగి పుట్టలేని కర్మజీవులకెల్ల దిరిపెము దొరికదిల దీనులార
తెలియ జూచుకొనెడి దృష్టాంత మిందిమాకు విశ్వ

ఆ॥ దూరదృష్టిగనరు తూగినదనుకను పొరుపుట్టియుగరు పడినదనుక
దండనాథులైరి ధర్మసాధ్యులుగాక భూమిజనులు వెఱ్ఱిబుద్ధి
వేమ

ఆ॥ తాముదినకొరులకు ధర్మంబు చేయకకొడుకులకనిధనముకూడ
బెట్టి తెలియజెప్ప వినక తినకేగినవెనుక సొమ్ము పరుల నంటు
జూడు వేమ

ఆ॥ దాతగానివాని దానెంత వేడినా దాతయగున వాడుధరణిలోన
నాచు దర్భయగున యబ్ధిలో మంచిన విశ్వ

ఆ॥ ఒడ్డుపొడుగునైన గడ్డంబు నిడుపైన దానధర్మమిందక దాతగాడు
ఎను మడెంతటిదైన నేనుగుబోలునా విశ్వ

క॥ ఒల్లనిసతి నొల్లనిపతి నొల్లనిచెలికాడు విడువ నొల్లనివాడే
గొల్లడు గొల్లనికైతే చెల్లంబో కొమ్ములున్న చెప్పర వేమా

క॥ దేహాభిమాన ముడుగక మోహాదులు విడుచునెట్లు మునులకు
నైనన్ సాహసమున నది యడుగగదాసోహమ్మని యెఱుగవచ్చు
నుమ్మా వేమా

ఆ॥ ఇంతులను గనగాను యింతింత యనరాదు అగ్నివలన కరగులక్క-
రీతి వెలయు మోహమిట్టి వింతలు సేయురా విశ్వ.

ఆ॥ అంగమెల్ల వదలి యటు దంతములువీడి తనువు ముదిమిచేతదట్టు
చుపడక ముప్పతిప్పలగును మోహంబు వీడువదు, విశ్వ.

క॥ మోహము దీఱకయుండే దాహంబై దేహమెల్ల తల్లడపడగా
సోహంబున బోరలాడుచు మోహంబునశిష్యువిదలచము క్తిర వేమ

ఆ॥ ముఖము జూచి తేను మోహంబు ఘనమగును, భగముజూచి తేను
పాయు వలపుకూడినవలనెల్ల గుస్తరింప గాలెను విశ్వ

ఆ॥ ఎన్నినాళ్ళనుండి యొసగిన మోహంబు చెలిమిచేతనుండి చెల్లలేక
తల్లిదండ్రి పుత్రదాయాదులను వట్టి భ్రాంతిచేత జిక్కువడుర వే.

—♦ మదము ♦—

ఆ॥ కసరుకాయ నమిలి కచ్చలు బిగియించి కాంతవిడుచుటెల్ల కాని
గుణము వెంపలితరు గట్టవేదండ ముండునా? విశ్వ.

ఆ॥ మదమువలన గలుగు మాటలు బహువలికి ప్రముచ్చుముద్దులాడి
మోనవుచ్చి కాసు రాంబెరిగెడి కష్టుండు గురుండౌనె విశ్వ.

క॥ ధనమెచ్చిన మదమెచ్చును మదమెచ్చిన మత్సరంబు మానక
హెచ్చున్ ధనమడిగిన మదముడుగును మదముడిగిన మత్సరంబు
మానుర వేమా.

ఆ॥ అన్నమదముచేత సతివలు బురుషులు నేపుమీర మదనుం డేచు
నంద్రము అన్నముడుగు వెనుక నతడెందుబోవునో, విశ్వ.

ఆ॥ మదముచేత లోకమాయలు తెలియక మదముచేత దన్ను
మఱచు నెపుడు బుద్ధిలేక శుద్ధపశువులై చెడుదురు, విశ్వ.

ఆ॥ కూటికివగలేక కూర్చున్నవానికి, నాడదానిమీద నాశగలదె
అన్నమదమునుండి యఖిలమదంబులు, విశ్వ.

వృక్షము

క|| చెట్టందు విత్తుపుట్టెను అట్టా విత్తునకు చెట్టు నమరగ బుట్టెన్
చెట్టును విత్తును రెండును బుట్టినయది తెలియవలెను భువిలో వే

ఆ|| చెట్టుబెట్టువెనుక జేలోతునై యుండునంత త్రాడుకట్టినగడుగొండు
ఆ వారికింత నడుగుట జెప్పర విశ్వ.

ఆ|| చెట్టు మొదలులేదు చెలగికొమ్మలునల్లు బట్టబయటమ్రానును
పళ్లు పండు తినగను చవిలేదు తీపులు బహుమెండు, విశ్వ.

ఆ|| చెట్టునందుపుట్టు చెలరేగిగాయలు తనర గత్తిచేత దరుగవలయు
వడి తినగనాయె వర్ణంబు దెలియుడీ విశ్వ.

ఆ|| చెట్టుమొదటిపాలు శివునికంటనుదీసి చెట్టుమొదలపోసి శివునిగాం
చి చెట్టువలెనెయుంచె చేపట్టు కలుగురా? విశ్వ.

ఆ|| ముష్టివేపచెట్టు మొదలుగా బ్రబలకుండగ మూలికలుబసికి వచ్చు
నిర్దయాత్ముడుండు నీచుడెందునతను బసికిరాడుగదరవసుధ వేమ.

ఆ|| చిత్తమైన వేరు శిథిలమైనప్పుడె ప్రకృతియనెడిచెట్టు భస్మమౌను
కోరికలనియెడి కొమ్మలుండుబా విశ్వ.

ఆ|| మ్రానులోన నగ్ని మఱి యుండగావచ్చు అగ్నిలోన మ్రానుకలవి
గాదు మ్రానులోన నగ్ని మఱియాద సంసారి, విశ్వ.

క|| మ్రానున ననలము పుట్టెను మ్రానెరుగదు యనల మునికిమేను
జాలు మఱితా మ్రానున ననలమువలెనే కాకారినయోగియుండు
గదిరా వేమా.

ఆ|| మ్రాను కాలవేసి మహిమీద నొకజాణ పూని తిరుగుచుండ
బొందుగాను కాలినట్టిమ్రాను కదురమ్యమైయుండు విశ్వ.

ఆ|| మొదటి తిరుపునందు మూడుకొమ్మలు అసలుకొసలు తిగె బాపు
లమరె బువ్వులు పిందెలెల్ల భువనముల నిండెరా విశ్వ.

ఆ॥ ఆతుకానవచ్చు హరిహరాదులకైన గొమ్మకానరాదు కొంచూడ
కొమ్మకానరాక కొసయాడకుందురా విశ్వ.

ఆ॥ మొదట బోయునీరు ముందుబీజముకెక్కి మొదగకురికి వేగ
మొలకలెత్తు పృథివి బెరిగి పెరుగును వృక్షాలు విశ్వ.

—♦ స్థావరములు ♦—

క॥ స్థావరములు భక్షించుచు భావింపగ జగతివారు బహువిధరుచులన్
ఆవల దయలోదామే తీరపడి తమ్ముదామె తిందురు వేమా.

క॥ కదలని జీవములన్నియు దుద మొనలుగ నాలుకుచుల దొలగక
యుందున్ గదిపెడి జీవములన్నియు గదలక కష్టంబులోను
గదరా వేమా.

క. పుష్పమినిగల నడజీవులబడ బాగ్నియుదీవులకును బారెడియొడలున్
జడమున గూడినయపుడే కడను బ్రళయముననెట్టి పస్తుగలుగును వే

క॥ కడజీవుల స్థావరములు వడి చనిపోవంగా నెరిగి భావంబులో నెవిదు
వక బ్రహ్మము దలచరు వడిచనిపోతుందురేమొ వసుధలో వేమ

ఆ॥ అభిజాత్యముననె యాయువున్నంతకున్ దిరుగుచుందు రుద్రు భ్రమలం
దెలియలేక మురికిభాండమునను మునురునీగలరీతి విశ్వ.

ఆ॥ ఋషులెరుంగనట్టి విషయంబు భువిలేమువారు చెప్పినంతవరున
నగును తెలియ కనెనువారు దేబెలు నిజమయా విశ్వ.

ఆ॥ ఎలుగుతోలు తెచ్చి యెందాక నుదికినా నలుపునలుపకాని
తెలుపుకాదు కొయ్యబొమ్మలదెచ్చి కొట్టిన గ్గుడియానె విశ్వ.

ఆ॥ ఒకని జెరుతుమంచు నుల్లమందెంతురు తమకున్ గలుగు జేటుజా
మెఱుగక తముజెరుచువాడు దైవంబుగాడొకో విశ్వ.

ఆ॥ ఓగునోగుమెచ్చు నొనరంగసజ్జనుని భావమిట్టిమెచ్చు బరమలుబ్ధు
పంది బురదమెచ్చు పన్నీరుమెచ్చునా? విశ్వ.

ఆ॥ పొసగటంచు నొక్కఁడాడినమాటకు కాదటంచు బలుక గుణము
పట్టు దాఁగ నిలువఁదీయుఁ జాతలు దిగవలె విశ్వ.

ఆ॥ కలదకాపరమునఁ గానదు మరణంబు మదముచేతఁ దత్త
మహిమఁగనదు భోగవాంఛచేత బురహరుఁగానదు విశ్వ.

ఆ॥ కన్నులందు మదము కప్పికొనరు గాని శిరసుముందఱేఁడు
నిన్న మొన్న దగ్గఱైనవారు తమకంటె తక్కువా? విశ్వ.

ఆ॥ తగను తగదటంచు తగువారు చెప్పినవినఁడు మొఱకు చెనకు
గొనకు పనులు చెప్పుధర్మముల మీఱ నింతేరా విశ్వ

ఆ॥ తనదు బాగుగోరి ధర్మంబుఁజెప్పిన దిట్టుచుండు మొఱకు తెట్టు
మొనట గడ్డివేయు పోట్లగొడ్డు కొమ్మూడించు విశ్వ.

ఆ॥ తన్నుఁ జూచి యొకలు దగమెచ్చవలెనని సొమ్ములెన్నొ పెట్టి
నెమ్మిలేక నోరు కొట్టుకదాని యుబ్బుచుండును విశ్వ.

ఆ॥ వ్యాసవసవాసి పరిణామవర్తన కూపవాసికెల్ల గురుకుపదుడు
బ్రహ్మదేవు వెంటఁ బ్రాకృషుండరుగుతా విశ్వదాభిరామ వినురవేమ.

సం పూర్ణము

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము
విభా. సం ...
విభా. సంఖ్య ... -26